epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక  తెలుగు దినపత్రిక

SAMAYAM




సంపుటి: 22 | సంచిక: 159 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 14 ఏప్రిల్ 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |



# మహిళలంటే బీజేపీకి చిన్నచూపు

"బీజేపీలో ఇప్పటివరకు 15 మంది జాతీయ అధ్యక్షులు మారారు. కానీ, ఒక్క మహిళను కూడా ఆ పార్టీ అధ్యక్షురాలిగా నియమించుకోలేక పోయింది. కనీసం జనరల్ సెక్రటరీ ఆర్గనైజేషన్ పదవిలో కూడా మహిళలకు చోటు ఇవ్వలేదు. మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూడటమే ఆ పార్టీ లక్షణం" అని సీఎం విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ఇందిరా గాంధీ, సోనియా గాంధీలు అధ్యక్షులుగా ఉండి దేశాన్ని నడిపించారని, మహిళల కోసం 60 ఏళ్లలో కాంగ్రెస్ ఎంతో చేసిందని గుర్తు చేశారు.

- 15మంది బీజేపీ అధ్యక్షులు మారినా.. మహిళలకు చోటేది
- ముఖ్య పదవుల్లో కూడా మహిళలకు చోటివ్వని బీజేపీ
- కాంగ్రెస్‌లో ఇందిర, సోనియా అధ్యక్షులుగా పనిచేశారు
- బండి సంజయ్ విమర్శలు మాని నిజాలు తెలుసుకోవాలి
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చురకలు

**హైదరాబాద్, ఏప్రిల్ 13:** సీట్ల పునర్విభజనలో పర్సంటేజీలు కాదు నెంబర్ ముఖ్యం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో నెంబర్ ముఖ్యం అంటూ.. వాజపేయి ప్రభుత్వం ఒక్క ఓటుతో పడిపోయిందని గుర్తు చేశారు. నెంబర్ లేకుండా రాజకీయాల్లో ఎవరూ ఎవరితో నూ చర్చలు చేయరని అన్నారు. ఇకపోతే ఇప్పటి వరకు15 మంది బీజేపీ అధ్యక్షుల నియామకం జరిగింది.. కాని ఇప్పటివరకు భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలిగా ఒక్క మహిళ నియామకం జరగలేదని రేవంత్ చురకలంటించారు. బీజేపీకి మహిళ పట్లగౌరవం, చిత్తశుద్ధి ఉందో అర్ధమౌతుందన్నారు. ఇందిరాగాంధీ, సోనియా గాంధీ నాయకత్వంలో అతి ఎక్కువ కాలం పని చేసిన పార్టీ కాంగ్రెస్ మహిళలకు అన్యాయం చేస్తుందా.. అని ప్రశ్నించారు. బీజేపీకి మహిళను అధ్యక్షురా లిగా నియమించుకున్న తర్వాత బండి సంజయ్ మాట్లాడాలన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలు దక్షణాది రాష్ట్రాల్లోని ఎస్సీ,ఎస్టీ, మహిళలకు వ్యతిరేకం అన్నారు. మా ఎంపీలు తెలంగాణను సాధించారు.. ఇప్పుడు పునర్విభజన పైన కూడా

మిగతా 2 లో



## శ్రీపాదరావుకు సీఎం నివాళి 3



## కేసీఆర్‌కు లీగల్ నోటీసులు

- మొబైల్ ఫోన్ల కొనుగోళ్లపై బీఆర్ఎస్ సోషల్ మీడియా తప్పుడు ఆరోపణలకు..
- 48 గంటల్లో పోస్టులు తొలగించాలని మంత్రి సీతక్క డిమాండ్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపించారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా చేస్తున్న తప్పుడు ఆరోపణలకు కేసీఆర్ బాధ్యత వహించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. 2026 ఏప్రిల్ 13న రిజస్టర్ పోస్టు ద్వారా కేసీఆర్‌కు లీగల్ నోటీసులు పంపించారు సీతక్క. సీతక్క తరుపు అడ్వకేట్ నాగులూరి కృష్ణ కుమార్ రిజిస్టర్ పోస్టు ద్వారా కేసీఆర్ కు లీగల్ నోటీస్ పంపించారు. 2

## 21వ శతాబ్దం మహిళలదే..

- కొత్త చరిత్రను లిఖించనున్నాం : ప్రధానమంత్రి
- ఏప్రిల్ 16 నుంచి ప్రత్యేక సమావేశాలు
- 2029 నుండి మహిళా రిజర్వేషన్ల అమలుకు పిలుపు



4

## తొందరపడొద్దు.. చర్చలకు రండి

- ఆర్టీసీ సమ్మెపై మంత్రి పొన్నం కీలక వ్యాఖ్యలు
- విలీనం, యూనియన్ల అంశంపై కమిటీ వేసిన ప్రభుత్వం
- తొందరపడి సమ్మెకు వెళ్లొద్దని కార్మికులకు విజ్ఞప్తి



3

## ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు విచారణ

- హైకోర్టులో స్వయంగా వాదనలు వినిపించిన కేజ్రీవాల్!
- న్యాయమూర్తిని మార్చాలని విజ్ఞప్తి.. స్త్ర దర్యాప్తు సంస్థల తీరుపై సంచలన ఆరోపణలు



4

## మరోమారు ఎదురు కాల్పులు

- మహిళా మావోయిస్టు నాయకురాలు మృతి
- అడవుల్లో కొనసాగుతున్న కూంబింగ్

ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు కమాండర్ రూపీ మృతి చెందారు. కాంకేర్ జిల్లాలోని ఛోటే బెట్టియా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 2




## డీ-రెగ్యులేషన్‌పై ముందస్తు చర్చలు

- అనుమతుల్లో వేగం.. నిబంధనల్లో సరళత
- సీఎం చంద్రబాబు కీలక సూచనలు
- నిబంధనలను 100 లోపు తగ్గించాలని ఆదేశం..

**అమరావతి, ఏప్రిల్ 13:** ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సచివాలయంలో స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని కేంద్ర ప్రతినిధి బృందంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. కేంద్ర ప్రతిపాదిత డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 విధానాలపై సీఎం సమీక్షించారు. పరిశ్రమల ఏర్పాటులో వేగం, అనుమతుల్లో సులభతరం, అనవసరపు పర్మిషన్ల నియంత్రణపై చర్చించారు. స్టీల్ సెక్రటరీ ప్రతిపాదనలపై రాష్ట్రానికి చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులతోనూ సీఎం సమీక్షించారు. 800కు పైగా ఉన్న నిబంధనలను 100లోపునకు

మిగతా 5 లో





## వచ్చే విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు

- 15 నుంచి సీట్ల భర్తీకి తొలివిడత ప్రక్రియ
- తెలంగాణలో దోస్త్ నోటిఫికేషన్ విడుదల

2

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు

ఇరాన్‌పై దాడికి ట్రంప్, ఇజ్రాయిల్ సమాలోచనలు

ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన




అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పలా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం ఆందోళన కలిగిస్తోంది. 4



## రాష్ట్రపతితో లోకేశ్ భేటీ

- 'అమరావతి' బిల్లు ఆమోదంపై కృతజ్ఞతలు
- చంద్రబాబు విజనరీ లీడర్: రాష్ట్రపతి ప్రశంస

5



# కేసీఆర్‌కు మంత్రి లీగల్ నోటీసులు

**హైదరాబాద్, ఏప్రిల్13:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపించారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా చేస్తున్న తప్పుడు ఆరోపణలకు కేసీఆర్ బాధ్యత వహించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. సోమవారం 13న రిజిస్టర్ పోస్టు ద్వారా కేసీఆర్ కు లీగల్ నోటీసులు పంపించారు సీతక్క. సీతక్క తరుపు అడ్వకేట్ నాగులూరి కృష్ణ కుమార్ రిజిస్టర్ పోస్టు ద్వారా కేసీఆర్ కు లీగల్ నోటీస్ పంపించారు. అంగన్వాడి మొబైల్ ఫోన్ల కొనుగోలు విషయంలో నిరాధార ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్టకు భంగం వాటిల్లేలా బీఆర్ఎస్ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతోందని.. అందుకు కేసీర్ బాధ్యత వహించాలనంటూ నోటీసుల్లో పేర్కొన్నారు. అంగన్వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోలు పక్రియను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ నిర్వహించిందని తెలిపారు. టెండర్ ఇవాల్యుయేషన్ కమిటీ నిర్ణయాల ప్రకారం కాంట్రాక్ట్ ఇవ్వడం జరిగిందని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని నోటీసులో స్పష్టం చేశారు. మొత్తం టెండర్ విలువ 44 కోట్ల రూపాయలే ఉన్నప్పటికీ, అందులో రూ. 30 కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం అసంబద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధారాలు లేని ఆరోపణగా పేర్కొన్నారు. ఖా పార్టీ అఫీషియల్ సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారానికి కేసీఆర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తన ప్రతిష్టను దెబ్బతీసేలా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని నోటీసులో పేర్కొన్నారు మంత్రి సీతక్క. 48 గంటల్లో పోస్టులు తొలగించి కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటానని లీగల్ నోటీసులో పేర్కొన్నారు.

# వచ్చే విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు

## 15 నుంచి సీట్ల భర్తీకి తొలివిడత ప్రక్రియ

## తెలంగాణలో దోస్త్ నోటిఫికేషన్ విడుదల




**హైదరాబాద్, ఏప్రిల్ 13:** రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026-27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ పక్రియ కొనసాగుతుంది. అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఒక మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది. సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ పక్రియ మే 15వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు కొనసాగనుంది. మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. మే 30వ తేదీ సీట్లు కేటాయిస్తారు. మూడో విడత రిజిస్ట్రేషన్ పక్రియ మే 31వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు జరగనుంది. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో హాజరై అడ్మిషన్ పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

# తట్టేపల్లి వద్ద ఘోర ప్రమాదం.. ముగ్గురు మృతి

## ఘటనా స్థలంలోనే దంపతులతో పాటు చిన్నారి దుర్మరణం

**వికారాబాద్, ఏప్రిల్ 13:** వికారాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. పెద్దేముల్ మండలం తట్టేపల్లి శివారులో ఒక స్కూటీని లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలతో పాటు ఒక చిన్నారి ప్రాణాలు కోల్పోయారు. మృతులు తాండూరు నుంచి జహీరాబాద్ వైపు వెళ్తుండగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన తర్వాత పారిపోయిన లారీ డ్రైవర్.. పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. పెద్దేముల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా రుక్మాపూర్ గ్రామానికి చెందిన పావని (35), ఆమె భర్త కవిరాజ్ (40) జహీరాబాద్ లో నివసిస్తున్నారు. వీరు ఆదివారం సాయంత్రం జహీరాబాద్ నుంచి తమ స్వగ్రామమైన రుక్మాపూర్ కు వెళ్లారు. పనులు ముగించుకుని తిరిగి వస్తుండగా తట్టేపల్లి గ్రామ శివారులో లారీ వీరి స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు పావని, కవిరాజ్, కీర్తన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వీరితో పాటు ఉన్న బాలుడు కార్తీక్ స్వల్ప గాయాలతో తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ మహమ్మద్ షరీఫ్ వెంటనే అక్కడి నుంచి పారిపోయాడు. అనంతరం పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. గాయపడ్డ బాలుడు కార్తీక్ ను చికిత్స నిమిత్తం తాండూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మరణించడంతో రుక్మాపూర్ లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# మహిళలంటే బీజేపీకి చిన్నచూపు

మొదటి పేజీ తరువాయి

పోరాడుతారన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలను కూడా ఐక్యం చేస్తాం అని అన్నారు. పార్లమెంట్‌లో బిల్లును ఎలా ఆమోది స్తారో చూస్తాం.. 60యేళ్లలో మహిళల కోసం కాంగ్రెస్ పార్టీ చాలా చేసింది..46యేళ్లలో ఒక్క మహిళను పార్టీ అధ్యక్షురాలిని బీజేపీచేయలేదు.. జనరల్ సెక్రటరీ ఆర్గనైజేషన్పదవి కూడా ఇవ్వలేదన్నారు. మహిళలను చిన్న చూపు చూడటమే బీజేపీలక్షణం.. ద్వితీయ శ్రేణి పౌరులుగా మహి ళలను చూస్తున్నారు..స్వాతంత్య్రం తెచ్చింది, రాజ్యాంగాన్ని తెచ్చింది, రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దేశాన్ని కాపాడుకునే బాధ్యత కూడా కాంగ్రెస్‌ది అన్నారు. 50శాతంతో సీట్ల పునర్విభజన జరిగితే కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు మోదీ ఇంటి ముందు బంట్రోతులుగా నిలబడాల్సి వస్తుంది.. వాళ్ల అవసరం ఇక ముందు ఉండదన్నారు. అన్ని దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, పంజాబ్ లాంటి చిన్న రాష్ట్రాలకు కుదీనిపైన లేఖ రాస్తానని సిఎం రేవంత్ అన్నారు. గతంలోనియోజకవర్గాలపునర్విభజన మూడు సార్లు జరిగింది.. 1967 లో 520సీట్లకు పెంచారు, 1976లో 542సీట్లకుపెంచారు.. తర్వాత సిక్కిం నుంచి ఒక సీటు పెరిగి 543 కి పెరిగింది.. 2001లో వాజ్‌పేయి పునర్విభజన పైన చట్టసవరణ చేశారు. దాని వల్ల 2009లో



తెలంగాణకు17 ఎంపీ సీట్లు, ఆంధ్రాకు25 ఎంపీ సీట్లు వచ్చాయి. తెలంగాణకు 119 అసెంబ్లీ సీట్లు, ఏపీకి 175 శాసనసభ సీట్లు పెరిగాయి.. స్థూల ఉత్పత్తిలో అత్యధికంగా భాగస్వామ్యం చేస్తున్న రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలి.. ఈశాన్య రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనాభాప్రాతిపాదికన సీట్లు లేవు.. 100 శాతం జనాభాప్రాతిపదికన సీట్ల పెంపు జరగలేదు.. ప్రాతినిధ్యం కోసమే ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎంపీ సీట్లు ఇచ్చారని సిఎం గుర్తు చేశారు. సీట్ల పునర్విజభన పైన అఖిల పక్ష సమావేశంతో పాటు అన్ని సంస్థలతోసంప్రదింపులు చేయాలి.. పార్లమెంటులో పునర్విభజన పైన చర్చించాలి.. నిపుణలతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలి.. అన్ని అసెంబ్లీల్లో చర్చకు పెట్టి పార్లమెంటులో ఆమోదించి నిర్ణయం తీసుకోవాలి.. 2028 మార్చి వరకు ఈ పక్రియను పూర్తి చేయొచ్చు...హడావుడిగా చేసి దేశంలో దక్షణ, ఉత్తరాది మధ్యగ్యాప్ పెంచొద్దని సిఎం రేవంత్ డిమాండ్ చేశారు.

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

- చరిత్రాత్మక చట్టానికి నేటితో ఏడాది పూర్తి
- 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 13:** ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు. 'నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఆనాటి పరిస్థితులను



చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని గత ఏడాది ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించుకున్నాం. తెలంగాణ రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారింది. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. ఈ 12 నెలల కాలంలో భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్‌ను సందర్శించారు. సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారు. ప్రజల కోసం రెవెన్యూ శాఖ లో గణనీయమైన మార్పులు తెస్తున్నాం. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్.ఐ.సి.తో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాల్లో? ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తాం.ఈ ఐదు మండలాల్లో కూడా ప్రతి సర్వే నెంబరుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తాం. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రంలో నిజాం కాలం నుంచి 378 గ్రామాలను నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి భూదార్ నెంబర్ కేటాయించాం.మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతను ఉపయోగించి రీసర్వే పనులు కొనసాగిస్తున్నాం. ఙల్లాకు 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి సర్వే చేపట్టబోతున్నాం. సర్వే అనంతరం హద్దులను గుర్తించి భూధార్ నెంబర్ ఇస్తాం. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా సర్వే నిర్వహించాలని నిర్ణయించాం. తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వేనెంబర్లు వినియోగంలో ఉండగా అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ 77 సంవత్సరాలలో 2కోట్ల 29 లక్షలకు చేరాయి. వీటన్నింటికీ భూధార్ నెంబర్ ఇవ్వడానికి ప్రణాళికలు తయారుచేస్తున్నాం. భూ సర్వేకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవడం జరిగింది. శిక్షణ ఇచ్చి 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేశాం. భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6గురు సర్వేయర్లను నియమించాం. రాష్ట్రంలోని 10,984 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి జీపీవోలను నియమించడం జరిగింది. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు స్వస్తి చెప్పి అత్యాధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం వీలైనంత వరకు వినియోగించుకుంటున్నాం. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశాం. త్వరలో మరో 400 కొనుగోలు చేయ-ంబోతున్నాం. భూ భారతి పోర్టల్ ప్రారంభించిన గత ఏడాది ఏప్రిల్ 14 నుంచి ఇప్పటి వరకు 3.80 లక్షల పాస్ బుక్ లు జారీచేశాం.'అని వివరించారు


# మరోమారు ఎదురు కాల్పులు

## మహిళా మావోయిస్టు నాయకురాలు మృతి

## అడవుల్లో కొనసాగుతున్న కూంబింగ్







**రాయ్‌పూర్, ఏప్రిల్ 13:** ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు కమాండర్ రూపీ మృతి చెందారు. కాంకేర్ జిల్లాలోని ఛోటే బెట్టియా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రూపీపై రూ.5 లక్షల బహుమతి ప్రకటించబడినట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టులు ఉన్నారనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా భద్రతా దళాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా, ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఎన్‌కౌంటర్ అనంతరం రూపీ మృతదేహంతో పాటు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు భద్రతా దళాలు వెల్లడించాయి. ఆ ప్రాంతంలో మరికొందరు మావోయిస్టులు దాగి ఉన్నారనే అనుమానంతో విస్తృతంగా గాలింపు కొనసాగుతోంది. గత నెలలో కూడా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు హతమైన సంగతి తెలిసిందే. ఎన్‌కౌంటర్ సమయంలో సుమారు పదిమంది మావోయిస్టులు అక్కడి నుంచి అడవుల్లోకి పారిపోయినట్లు సమాచారం. వారు దట్టమైన అటవీ ప్రాంతాన్ని ఉపయోగించి తప్పించుకున్నారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. వారిని గుర్తించి పట్టుకోవడానికి ప్రత్యేక బలగాలు రంగంలోకి దిగాయి. ఎన్‌కౌంటర్ అనంతరం ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. భద్రతా బలగాలు అడవిలో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. మరి కొంతమంది మావోయిస్టులు అటవీలో దాగి ఉండవచ్చనే అనుమానంతో ఆపరేషన్‌ను భద్రతా బలగాలు కొనసాగిస్తున్నాయి. మావోయిస్టుల కదలికలపై గత కొంతకాలంగా భద్రతా బలగాలు నిఘా పెంచాయి. వారికి వచ్చిన సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్‌ని చేపట్టినట్లు తెలుస్తోంది. దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో ఈ ఆపరేషన్ జాగ్రత్తగా కొనసాగుతోంది. ఈ ప్రాంతం గతంలో కూడా మావోయిస్టు కార్యకలా పాలకు కేంద్రంగా ఉంది. తరచూ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. మావోయిస్టులు ఉద్యమం ప్రభావం ఈ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతోండటంతో భద్రతా సవాళ్లు నెలకొన్నాయి. ఎన్‌కౌంటర్ నేపథ్యంలో సమీప గ్రామాల్లో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అటవీ ప్రాంతానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులకు హెచ్చరికలు జారీ చేశారు. మిగిలిన మరికొంతమంది మావోయిస్టులను పట్టుకోవడానికి డ్రోన్ సర్వైలెన్స్, ప్రత్యేక కూంబింగ్ బలగాలు ఉపయోగిస్తున్నట్లు సమాచారం. ఈ ఆపరేషన్ మరికొన్ని గంటలు లేదా రోజులు కొనసాగవచ్చని భద్రతా వర్గాలు చెబుతున్నాయి. మాచపల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక మహిళా మావోయిస్టు మృతి చెందడం, పలువురు తప్పించుకోవడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్‌లో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# విషగుళికలు తిని చిన్నారి మృతి

**ములుగు, ఏప్రిల్ 13:** ములుగు జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. కోతుల బెడద తప్పించు కోవడానికి పెట్టిన విషగుళికలు తిని నాలుగేళ్ల బాలుడు మరణించాడు. వివరాల్లోకి వెళ్తే.. ములుగు జిల్లా గోవిందరావుపేటలోని కోతుల బెడద ఎక్కువగా ఉంది. దీంతో కోతులను చంపేందుకు అంగన్‌వాడీ కేంద్రంలోని నర్సరీ ప్రాంతంలో గ్రామ పంచాయతీ సిబ్బంది విషగుళికలను పెట్టారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలకు ఇచ్చే బాలామృతంలో వాసన లేకుండా ఉండే విష గుళికలను కలిపి పెట్టారు. ఎన్టీఆర్ నగర్‌కు చెందిన ఆర్ఎంపీ వైద్యుడు శ్రవణ్ కుమారుడు హర్షిత్ నందన్ (4) ఆదివారం సాయంత్రం స్నేహితులతో ఆడుకుంటూ అంగన్‌వాడీ కేంద్రం సమీపంలోకి వెళ్లాడు. ఆ సమయంలో విష గుళికలు కలిపిన బాలామృతం చూశాడు. దాన్ని తినేశాడు. అనంతరం అస్వస్థతకు గురవ్వడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ములుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ హర్షిత్ సోమవారం తెల్లవారుజామున మృతిచెందాడు.

# తొందరపడొద్దు.. చర్చలకు రండి

- విలీనం, యూనియన్ల అంశంపై కమిటీ వేసిన ప్రభుత్వం
- ఆర్టీసీ సమ్మెపై మంత్రి పొన్నం కీలక వ్యాఖ్యలు

**సిద్దిపేట, ఏప్రిల్ 11:** పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్,



ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందని ÷ర్ అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ఐటి ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి

- ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు ఉండరాదు
- ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్న బండి సంజయ్

**హైదరాబాద్, ఏప్రిల్ 13 :** నాసిక్‌లో జరిగిన 'లవ్ జిహాద్' ఆరోపణల కేసు నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు, వేధింపులు, రహస్య నెట్‌వర్క్‌ల ప్రభావం ఉండకూడదని తెలిపారు. హైదరాబాద్‌లో లక్షలాది మంది ఐటీ ఉద్యోగులు ఉన్నందున వారి పని వాతావరణం కేవలం కెరీర్ అభివృద్ధికి మాత్రమే పరిమితం కావాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి బండి సంజయ్ కొన్ని కీలక సూచనలు చేశారు.



అన్ని ప్రధాన ఐటీ కంపెనీల హెచ్ఆర్ బృందాలతో తక్షణ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఉద్యోగుల భద్రతపై స్పష్టమైన విధానాలు రూపొందించాలని అన్నారు. ఉద్యోగుల ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ కేసును కూడా దాచిపెట్టకూడదని చెప్పుకొచ్చారు. ఉద్యోగులు కార్యాలయాల్లో స్వేచ్ఛగా, భద్రతతో పనిచేసే వాతావరణం ఉండాలని బండి సంజయ్ కుమార్ సూచించారు. ఏ రకమైన ఒత్తిడి, వేధింపులు, దోపిడీకి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అలాగే, బాధితులు ఒంటరిగా ఉండకుండా వారికి తగిన రక్షణ, మద్దతు అందించాలని సూచించారు. పలువురు ఉద్యోగులు ఇప్పటికే కార్యాలయాల్లో జరిగిన అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక సంకేతాలను ప్రభుత్వం, కంపెనీలు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఐటీ కంపెనీల యాజమాన్యాలు, హెచ్ఆర్ విభాగాలు ఉద్యోగుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని బండి సంజయ్ కుమార్ కోరారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా, వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాసిక్ కేసు నేపథ్యంలో వచ్చిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఐటీ రంగ భద్రతపై చర్చను మరింత పెంచాయని తెలిపారు. ఉద్యోగుల రక్షణ, కార్యాలయాల్లో పారదర్శకత, ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం వంటి అంశాలు ఇప్పుడు కీలకంగా మారాయని పేర్కొన్నారు.

# కమర్షియల్ ఎల్‌పీజీ సరఫరాపై సమీక్ష

- ఆలస్యాలపై ఆగ్రహం... అక్రమాలపై కఠిన చర్యలు

**హైదరాబాద్, ఏప్రిల్ 14:** కమర్షియల్ ఎల్‌పీజీ సరఫరా, పంపిణీపై సివిల్ సప్లైస్ శాఖ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించింది. సివిల్ సప్లైస్ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పరిశ్రమల డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీలు), హోటల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. డిపోల నుంచి ఎల్‌పీజీ సరఫరా పెరిగినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో డెలివరీలో ఆలస్యం జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఆలస్యాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్, అక్రమ సరఫరా, బ్లాక్ మార్కెటింగ్ చర్యలపై అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రస్తుత అవసరాలను దృష్టిలో ఉంచుకుని 70 శాతం కమర్షియల్ ఎల్‌పీజీ కేటాయింపును సమర్థంగా పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. హోటళ్లు, పారిశ్రామిక యూనిట్లకు గత వినియోగం ఆధారంగా ఓఎంసీలు కేటాయింపులు




నిర్ణయిస్తున్నాయని తెలిపారు. అదనపు కేటాయింపులు లభించిన వెంటనే మార్కెట్లోకి విడుదల చేస్తామని పేర్కొన్నారు. అక్రమ సరఫరా, బ్లాక్ మార్కెటింగ్‌పై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తామని కమిషనర్ హెచ్చరించారు. అధికారిక వ్యవస్థను దాటివెళ్లి సిలిండర్లు కొనుగోలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధిక ధరలు వసూలు చేయడం, కావాలనే సరఫరా ఆలస్యం చేయడం వంటి చర్యలకు పాల్పడే డిస్ట్రిబ్యూటర్ల లైసెన్సులు రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. సివిల్ సప్లైస్, పోలీసు శాఖలు కలిసి సంయుక్త చర్యలు చేపడతాయని పేర్కొన్నారు. సరఫరా వ్యవస్థ సజావుగా నడవడానికి హోటల్ యాజమాన్యాలు, పరిశ్రమలు, డిస్ట్రిబ్యూటర్లు పూర్తి సహకారం అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# వివేకా కేసులో ట్విస్ట్.. నయా పిటిషన్

- తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన సునీతారెడ్డి
- సీబీఐ దర్యాప్తుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పిటిషన్

**హైదరాబాద్, ఏప్రిల్ 13:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తు వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తును కొనసాగించేలా కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కు ఆదేశాలు ఇవ్వాలంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. వివేకా కుమార్తె సునీతా రెడ్డి ఈ పిటిషన్ వేశారు. ఈ కేసులో కొన్ని కోణాలపై సీబీఐ పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయలేదని, పలు అనుమానాలకు సమాధానాలు



రాలేదని ఆమె తన పిటిషన్ లో పేర్కొన్నారు. అందువల్ల మరింత సమగ్ర దర్యాప్తు జరపాలని హైకోర్టును కోరారు. ఈ కేసు ఇప్పటికే సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ దర్యాప్తులో ఉంది. గతంలో సీబీఐ కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం కొన్ని వ్యక్తుల మధ్య జరిగిన ఫోన్ కాల్ డేటా సహా పలు సాంకేతిక ఆధారాలను పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. తదుపరి దర్యాప్తులో కొందరి పాత్ర లేదని పేర్కొంటూ సీబీఐ కోర్టుకు చార్జ్ షీట్ కూడా దాఖలు చేసింది. అయితే ఈ దర్యాప్తుపై పిటిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సునీతా రెడ్డి తన పిటిషన్ లో పలు కీలక విషయాలను పేర్కొన్నారు. పలు సందేహాలకు సీబీఐ దర్యాప్తులో సమాధానం రాలేదని తెలిపారు. కొన్ని కోణాల్లో విచారణ పూర్తిగా జరగలేదని అన్నారు. ఈ కేసులోని కొన్ని అనుమానాస్పద అంశాలను విస్మరించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అందువల్ల సీబీఐ కోర్టు ఉత్తర్వులను రద్దు చేసి, ఇంకా స్పష్టత లేని అంశాలపై మరింత దర్యాప్తు చేయాలని ఆదేశించాలని ఆమె హైకోర్టును అభ్యర్థించారు. ప్రస్తుతం ఈ పిటిషన్ పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోంది.

# నాంపల్లిలో అగ్నిప్రమాదం.. 23 మంది సేఫ్!

### రెడ్ హిల్స్ లోని భవనంలో మంటలు

### సకాలంలో ఆర్పడంతో తప్పిన ప్రాణ నష్టం

**హైదరాబాద్, ఏప్రిల్ 13:** నగరంలోని నాంపల్లి రెడ్ హిల్స్ ప్రాంతంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఒక మూడు అంతస్తుల భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. భవనం మూడో అంతస్తులో షార్ట్ సర్క్యూట్ కావడమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ప్రమాదం జరిగిన సమయంలో భవనంలో మొత్తం 23 మంది నివాసితులు ఉన్నారు. మంటలు వేగంగా వ్యాపిస్తున్న తరుణంలో స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి, భవనంలో చిక్కుకున్న 23 మందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. ఎటువంటి ప్రాణనష్టం సంభవించకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మంటలు భవనంలోని ఇతర అంతస్తులకు వ్యాపించే అవకాశం ఉన్నప్పటికీ, అగ్నిమాపక శాఖ సిబ్బంది త్వరితగతిన స్పందించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. తీవ్ర శ్రమకోర్చి మంటలను పూర్తిగా ఆర్పివేశారు. భవనం నుంచి పొగలు భారీగా రావడంతో చుట్టుపక్కల వారు కంగారు పడ్డారు. అగ్నిమాపక అధికారులతో పాటు స్థానిక పోలీసులు



కూడా అక్కడికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు. మంటలు పూర్తిగా అదుపులోకి రావడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది.




# శ్రీపాదరావుకు సీఎం నివాళి

**హైదరాబాద్, ఏప్రిల్ 13:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 27 వ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న నాయకుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని ఈ సందర్భంగా సీఎం నివాళి అర్పించారు. సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ వరకు అన్ని పదవులకు వన్నె తెచ్చిన నేత అని ఆయన కొనియాడారు. శాసనసభ ఔనత్యాన్ని పెంపొందిస్తు హుందాగా ఆయన సభను నడిపిన తీరు శ్లాఘనీయమని ముఖ్యమంత్రి అన్నారు. దుద్దిళ్ల శ్రీపాదరావు జీవితం నేటి తరానికి ఒక గొప్ప స్ఫూర్తి అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎంఎల్ ఏ సంజయ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తో పొత్తు ఇక్కడికే పరిమితం

### బీజేపీ అధ్యక్షుడు రాంచంద్రరావు




**నిర్మల్, ఏప్రిల్ 13:** పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల బలంతో గుండాయిజం చేసినా ప్రజలు బీజేపీకి మద్దతు ఇచ్చి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారబలం ఖానాపూర్‌లో పనిచేయలేదని ఆయన పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఉంటేనే అసెంబ్లీ సీట్లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని రాంచందర్ రావు విమర్శించారు. ఈ వ్యాఖ్యలు పేదవారిని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అణచివేయాలనే ఉద్దేశంతో చేసినట్లుగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ మహిళల హక్కుల గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ఏప్రిల్ 16న మహిళా రిజర్వేషన్ కోసం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టనుందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు వెల్లడించారు.

# గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలపై దాడులు

### 1.50 కోట్ల డొమెస్టిక్ సిలిండర్ల స్వాధీనం

### గత నెల రోజుల్లో 2,089 కేసులు నమోదు.

### పౌరసరఫరాల శాఖ నిరంతర నిఘా

**హైదరాబాద్,ఏప్రిల్13 :** గ్యాస్ సరఫరాలో గృహ వినియోగదారులకి ఎటువంటి ఇబ్బంది రాకుండా రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ నిరంతరం మానిటరింగ్ చేస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గ్యాస్ సిలిండర్ల ను అక్రమ నిల్వ, పక్కదారి పట్టించే వారిపై అధికారులు నిఘా ఉంచి, ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. డొమెస్టిక్ సిలిండర్ల సరఫరా పక్రియ నిబంధనల ప్రకారం సకాలంలో జరిగేందుకు బుకింగ్స్ / డెలివరీలను కమాండ్ కంట్రోల్ ద్వారా ఆయా ఏజెన్సీ లతో రోజువారీగా చెక్ చేస్తున్నారు. గత నెల రోజులుగా నిర్వహించిన దాడుల్లో అక్రమంగా తరలిస్తున్న, నిల్వ ఉంచిన 5,079 డొమెస్టిక్ సిలిండర్లు, మరో 70 చిన్న సిలిండర్లను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ 1 కోటి 50 లక్షలు ఉన్నది. ఈ సందర్భంగా 2,089 కేసులు నమోదు చేశారు. వీరిపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టారు. గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వ, తరలింపు, డెలివరీ లో జాప్యంపై రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్:1967 కు ఫిర్యాదు చేయాలని ప్రభుత్వం సూచించింది.

# గంజాయి అమ్ముతున్న టెక్కీ పట్టివేత

**హైదరాబాద్,ఏప్రిల్13 :** డబ్బు సంపాదించేందుకు అక్రమ మార్గం ఎంచుకున్నాడో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. మరో వ్యక్తితో కలిసి నగరంలో గంజాయి విక్రయాలు మొదలుపెట్టాడు. ఆ ఇద్దరిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి నానక్‌రామ్ గూడలో గంజాయి విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టయింది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రేమానంద్ మల్లిక్, క్యాబ్ డ్రైవర్ విశాల్‌ను శేర్లింగంపల్లి ఎస్ఓటి, గచ్చిబౌలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒడిశాకు చెందిన రాఘవేంద్ర అనే వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్నారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు ప్రేమానంద్ మల్లిక్, డ్రైవర్ విశాల్‌ను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి 2.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరినీ రిమాండ్‌కు తరలించారు. కాగా వీరికి గంజాయి అమ్మిన రాఘవేంద్ర, ఆకాశ్ పరారీలో ఉన్నారు. వీరి కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



సంపాదకీయం

# కేవలం విగ్రహాలు కాదు.. విలువలూ ముఖ్యం!

## అణగారిన వర్గాల గొంతుక..

### నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్‌అంబేడ్కర్


**భారతదేశం గర్వించదగ్గ మహామేధావి, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త డాక్టర్ భీమ్‌రావ్ రామ్జీ అంబేద్కర్. కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమితం చేయలేని బహుముఖ ప్రజ్ఞాశాలి ఆయన. అంటరానితనం అనే చీకటిలో మగ్గుతున్న అట్టడుగు వర్గాలకు చదువు అనే ఆయుధాన్ని అందించి, వారిని ప్రపంచం ముందు తలెత్తుకునేలా చేసిన మహోన్నత శక్తి.**

డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ భారతదేశ సామాజిక చరిత్రలో అపూర్వమైన మేధావి, సమానత్వానికి ప్రతీక. దేశం స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అనే మూల్యాలపై నిలవాలని ఆయన కలలు కనారు. అస్పృశ్యత అనే అమానుష వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి, ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన జీవనం దక్కేలా చేయాలనే ఆయన సంకల్పం భారత సమాజానికి దిక్సూచి అయింది. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా, సమాజాన్ని మార్పు దిశగా నడిపించిన గొప్ప సంస్కర్త. దళితులు, గిరిజనులు, మహిళలు, కార్మిక వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించే విధంగా రూపొందించిన భారత రాజ్యాంగం ఆయన దూరదృష్టికి ప్రతిబింబం. భిన్న భాషలు, మతాలు, సంప్రదాయాలతో కూడిన భారతదేశాన్ని ఒకే రాజ్యాంగ వ్యవస్థలో కట్టిపడేయడం సాధారణ విషయం కాదు. కానీ అంబేద్కర్ ఆ బాధ్యతను అత్యంత ప్రతిభతో నిర్వర్తించారు. ఈ రోజు దేశం నడుస్తున్న ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయన వేసిన పునాదులు ప్రధాన ఆధారం.

అంబేద్కర్ ఆలోచనలు కేవలం దళితుల పరిమితిలోనే ఉండలేదు. మహిళలకు సమాన వేతనం, ప్రసూతి సెలవులు, కార్మికులకు తగిన పని గంటలు, ఆస్తి హక్కులు వంటి అంశాలలో ఆయన చేసిన కృషి సమాజానికి సమగ్ర అభివృద్ధి దిశగా మార్గం చూపింది. సమాజంలో సమానత్వం స్థిరపడాలంటే విద్య అత్యవసరమని ఆయన విశ్వసించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఘనంగా సభలు, కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది. అయితే ఆయన ఆలోచనలను కేవలం జ్ఞాపకాలకే పరిమితం చేయడం సరైంది కాదు. ఆయన సూచించిన మార్గదర్శకాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుంది.

ఈ రోజుల్లో కూడా కులవివక్ష, అసమానతలు పూర్తిగా తొలగిపోలేదు. అంబేద్కర్ చూపిన దారిలో నడవాలంటే పాలకులు మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలి. సామాజిక న్యాయం, సమానత్వం, మానవ గౌరవం అనే విలువలను జీవితంలో అమలు చేయడం అత్యవసరం. అంబేద్కర్ జీవితం అనేది కష్టాలను జయించి, సమాజాన్ని మార్పు దిశగా తీసుకెళ్లిన గొప్ప పోరాట గాథ. చిన్ననాటి నుంచే అనుభవించిన అవమానాలు ఆయనలో తిరుగుబాటును రగిలించాయి. ఆ అనుభవాలే ఆయనను సమాజ మార్పుకు అంకితభావంతో పని చేయించేలా చేశాయి. స్వాతంత్ర్యం తర్వాత దేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయన రూపొందించిన చట్టవ్యవస్థ బలమైన ప్రజాస్వామ్యానికి పునాది వేసింది.

**ఇప్పటికైనా అంబేద్కర్ ఆశయాలను లోతుగా అధ్యయనం చేసి, వాటిని అమలు చేసే దిశగా కృషి చేయాలి. కేవలం విగ్రహాలు, జయంతి సభలు మాత్రమే కాకుండా, ఆయన కలలుగన్న సమాన సమాజ నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలి.**



# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు



- ఇరాన్‌పై దాడికి ట్రంప్, ఇజ్రాయిల్ సమాలోచనలు
- ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన

**వాషింగ్టన్, ఏప్రిల్ 13:** అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు ఇరాన్‌పై పరిమిత స్థాయిలో సైనిక దాడులను పునరుద్ధరించేలా అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ సలహాదారులు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ దాడులకు ట్రంప్ అంగీకరిస్తారా? లేదా అనేదానిపై ఇంకా స్పష్టత లేదు. ఇరాన్ (ఎసజీని)ను నలువైపులా నిర్బంధించి, హర్మూజ్ జలసంధిపై నియంత్రణ తెచ్చుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మిత్ర దేశాలతో కలిసి ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు భద్రత కల్పించే అంశంపై అమెరికా అధ్యక్షుడు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అటు, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ కూడా ఇరాన్‌పై దాడులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్‌పై దాడుల పునరుద్ధరణ విషయంలో ట్రంప్ నిర్ణయం కోసం ఇజ్రాయెల్ ఎదురుచూస్తున్నట్లు ఆ కథనాలు తెలిపాయి. అయితే, ఈలోగా టెహ్రాన్ తమపై దాడి చేస్తే మాత్రం ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఐడీఎఫ్ హెచ్చరిస్తోంది. ఇదిలా ఉండగా.. యూఎస్-ఇరాన్ చర్చలు విఫలం కావడంతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇరాన్ పోర్టుల నుంచి నౌకలు హోర్ముజ్ మీదుగా రాకపోకలు సాగించకుండా నేటి సాయంత్రం 7.30 (భారత కాలమానం ప్రకారం) నిర్బంధం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీంతో పాటు ఇరాన్‌పై యూఎస్, ఇజ్రాయెల్‌లు మళ్లీ దాడులు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఇజ్రాయెల్ దాడులను ప్లాన్ చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్మీ సిద్ధంగా ఉండాలని ఇప్పటికే ఇజ్రాయెల్ రక్షణ దళం చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ జమీర్ ఆదేశించారు. మరోవైపు, ఇరాన్‌పై పరిమిత స్థాయిలో దాడులు చేసేందుకు ట్రంప్, ఆయన సలహాదారులు యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇరాన్‌ను అన్ని వైపుల నుంచి దిగ్బంధించి చర్చల్లో ప్రతిష్టంభనను తొలగించాలనేది యూఎస్ ప్రభుత్వం ఉద్దేశమని కథనాలు వెలువడ్డాయి. ఈ దిశగా నాటో దేశాలను కూడా రంగంలోకి దింపేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే హోర్ముజ్ మీదుగా నౌకల రాకపోకలను ఇరాన్ నిలిపివేసిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలాల్లోకి యూఎస్ యుద్ధ నౌకలు వస్తే దాడులు తప్పవని హెచ్చరించింది. చర్చలు విఫలం కావడానికి అమెరికానే కారణమని తేల్చి చెప్పింది. యూఎస్ పెట్టిన అసమంజసమైన డిమాండ్స్ కారణంగానే చర్చల్లో పీటముడి పడిందని పేర్కొంది. అణు కార్యక్రమం వదులుకునే దిశగా ఇరాన్ నుంచి స్పష్టమైన హామీలు రాలేదని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు విచారణ

## హైకోర్టులో స్వయంగా వాదనలు వినిపించిన కేజ్రీవాల్!

### న్యాయమూర్తిని మార్చాలని విజ్ఞప్తి.. ■ దర్యాప్తు సంస్థల తీరుపై సంచలన ఆరోపణలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13 :** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు విచారణలో భాగంగా సోమవారం హైకోర్టులో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసు విచారణ నుండి జస్టిస్ స్వర్ణకాంత శర్మను తొలగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా.. ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్వయంగా హాజరై తన వాదనలు వినిపించారు. విచారణ ప్రక్రియలో పక్షపాతం ఉండవచ్చని కేజ్రీవాల్ కోర్టు ముందు ఆందోళన వ్యక్తం చేశారు. గత విచారణల సందర్భంగా సాక్షుల వాంగ్మూలాలపై కోర్టు చేసిన వ్యాఖ్యలు, తనను ఒక దోషిగా మరియు అవినీతిపరుడిగా చిత్రీకరించేలా ఉన్నాయని ఆయన వాదించారు. ఈ నేపథ్యంలో నిష్పాక్షిక విచారణ కోసం న్యాయమూర్తిని మార్చాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలపై కేజ్రీవాల్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. “ముందుగా సాక్షులను అరెస్టు చేయడం, ఆ తర్వాత ఇతరులను ఇరికించేలా వారి నుండి బలవంతంగా వాంగ్మూలాలు సేకరించడం ఈ సంస్థలకు అలవాటుగా మారింది” అని ఆయన ఆరోపించారు. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే దర్యాప్తు సంస్థలు వ్యవహరిస్తున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఈడీ నమోదు చేసిన రెండు వేర్వేరు కేసుల్లో కేజ్రీవాల్‌ను రౌస్ ఎవెన్యూ కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. అయితే, ఈ తీర్పును సవాలు చేస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరుపుతోంది. కేజ్రీవాల్ దాఖలు చేసిన రెక్యూసల్ పిటిషన్‌పై స్పందించాలని కోరుతూ సీబీఐకి ధర్మాసనం తాజాగా నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఈ కేసులో కేజ్రీవాల్ స్వయంగా రంగంలోకి దిగి వాదించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.



# ఓటు కోసం బయోమెట్రిక్ విధానం

## కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

**ఢిల్లీ:** భారతదేశ ఓటింగ్ ప్రక్రియలో ఐరిస్ బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్ విధానాలను ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది. పోలింగ్ కేంద్రాల్లో బయోమెట్రిక్ అమలు చేసేలా కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఈ అభ్యర్థనపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు ఈరోజు అంగీకరించింది. ఇప్పటికే కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఎన్నికలు పూర్తయ్యాయి. తమిళనాడులో ఏప్రిల్ 23న... పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, ఏప్రిల్ 29న రెండు విడతల్లో ఓటింగ్ జరగనుంది. ఈ క్రమంలో ప్రస్తుత ఎన్నికలకు ఈ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టం చేసింది. రానున్న కాలంలో జరగబోయే అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలకు బయోమెట్రిక్ విధానం అమలు చేయడాన్ని పరిశీలించాల్సి ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ అంశంపై స్పందించాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఓట్ల గల్లంతు, రిగ్గింగ్ వంటి అక్రమాలకు చెక్ పెట్టేందుకు ఈ బయోమెట్రిక్ విధానం దోహదపడుతుందని పిటిషనర్ తన వాదనలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో భవిష్యత్ ఎన్నికల నిర్వహణలో కీలక మార్పులు వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# పాదచారులపై దూసుకెళ్లిన ట్రక్కు

## ఏడుగురు వ్యక్తులు అక్కడిక్కడే మృతి

**రాజ్‌కోట్, ఏప్రిల్ 13:** ఓ ట్రక్కు అదుపుతప్పి రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న యాత్రికులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. వారిలో ఆరుగురు యాత్రికులు కాగా.. మరో వ్యక్తి రోడ్డు పక్కన తన వాహనం టైరు మారుస్తున్న డంపర్ డ్రైవర్. యాత్రికులు రాజస్థాన్‌లోని రాజ్‌కోట్‌లోని గద్కా గ్రామం నుంచి దేకావాలాలోని మహదేవ్ ఆలయానికి వెళ్తుండగా.. సోమవారం తెల్లవారుజామున లఖ్తర్-విరామ్‌గామ్ రహదారిపై భాస్కర్‌పారా సమీపంలో ప్రమాదం జరిగింది. రాజ్‌కోట్‌లోని గధ్కా గ్రామం నుంచి దేకావాలాలోని మహాదేవ్ ఆలయానికి నడుచుకుంటూ వెళ్తున్న యాత్రికులు.. మార్గమధ్యలో భాస్కర్‌పారా సమీపంలో ఓ వ్యక్తి రోడ్డుపై ఆగిపోయిన డంపర్‌కు టైరు మారుస్తున్నాడు. యాత్రికులు ఆ డంపర్‌ను దాటుతున్న సమయంలో వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన ట్రక్కు వారిని ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు యాత్రికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. అదేవిధంగా డంపర్ టైరు మారుస్తున్న డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు.

# 21వ శతాబ్దం మహిళలదే..

- కొత్త చరిత్రను లిఖించనున్నాం
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- ఏప్రిల్ 16 నుంచి ప్రత్యేక సమావేశాలు
- 2029 నుండి మహిళా రిజర్వేషన్ల అమలుకు పిలుపు

**న్యూఢిల్లీ:** మహిళా రిజర్వేషన్ చట్టంతో (నారీ శక్తి వందన్ అధినియం) ముడిపడిన సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ముందుకు వస్తోందని, రిజర్వేషన్ బిల్లు మహిళలకు సముచిత స్థానం కల్పించనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నామని, పార్లమెంటు కొత్త చరిత్రను లిఖించేందుకు చేరువలో ఉందని చెప్పారు. ఢిల్లీలో సోమవారంనాడు నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. పాలనలో మహిళల భాగస్వామ్యానికి పెద్దపీట వేయడం ద్వారా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నిరీక్షణకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలతో తెరపడనుందని మోదీ ప్రకటించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం మహిళలకు అంకితమని అన్నారు. 21వ శతాబ్దం మహిళలదేనని, మహిళా రిజర్వేషన్ చట్టం అమలుతో చిరకాల స్వప్నాల సాకారంతో పాటు భవిష్యత్ సంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. సామాజిక న్యాయం కేవలం పురుషుల వల్ల మాత్రమే కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింగ సమానత్వం, సామాజిక న్యాయం సాకారమవుతుందని పేర్కొన్నారు. 'మహిళా సాధికారతా బిల్లును ఎట్టి పరిస్థితుల్లోనూ 2029 నుంచి అమలు చేయాలనే ఏకగ్రీవ డిమాండ్ ఉంది. 2029 గడువును దృష్టిలో ఉంచుని దీనిపై సమగ్ర చర్చను ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చేపట్టనున్నాం' అని మోదీ తెలిపారు. పరస్పర సహకారం, పార్టిసిపేషన్‌తో ఈ పని నిర్వహించాలని తమ అభిమతమని, ఈసారి కూడా ప్రతి ఒక్కరి సమష్టి కృషితో సభాగౌరవం సమున్నత శిఖరాలకు చేరుకోబోతుందని అన్నారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకూ మూడు రోజుల పాటు



మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపడిన సవరణలపై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేకంగా సమావేశమవుతోంది. 20029 నుంచి లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను కచ్చితంగా మహిళా రిజర్వేషన్లతో నిర్వహించుకుందామని ప్రధాని ఇప్పటికే పిలుపునిచ్చారు. ఇందుకోసం రాజకీయ పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి సవరణ బిల్లులను ఆమోదించాలని వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభాపక్ష నాయకులకు మోదీ లేఖ రాశారు. దేశ మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక పార్లమెంటు సమావేశంలో ఎంపీలంతా ఏకమై మాట్లాడాలని, చరిత్రాత్మక మార్పునకు నాందీ పలకాలని ఆ లేఖలో కోరారు.



# ముగిసిన 'ఉగ్ర' నిందితుల కస్టడీ

**ఐదు రోజుల పాటు పోలీసుల సుదీర్ఘ విచారణ..**

**20 వరకు రిమాండ్.. కీలక సమాచారం సేకరణ!**

**విజయవాడ, ఏప్రిల్ 13:** ఆంధ్రప్రదేశ్‌లో కలకలం రేపిన ఉగ్రవాద సంబంధాల కేసులో ఆరుగురు నిందితుల పోలీస్ కస్టడీ నేటితో ముగిసింది. గత ఐదు రోజులుగా పోలీసుల విచారణలో ఉన్న నిందితులను అధికారులు క్షుణ్ణంగా ప్రశ్నించి, కీలక సమాచారాన్ని సేకరించినట్టు సమాచారం. నిందితులను ఐదు రోజుల పాటు ప్రత్యేక బృందాలు విచారించాయి. ఈ విచారణలో ప్రధానంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌ల ద్వారా ఉగ్రవాద భావజాలాన్ని ఎలా వ్యాప్తి చేస్తున్నారు? ఎవరెవరిని సంప్రదిస్తున్నారు? అనే అంశాలపై ఆరా తీసినట్టు తెలుస్తోంది. ఈ కార్యకలాపాలకు నిధులు ఎక్కడి నుండి అందుతున్నాయి? విదేశీ లింకులు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో విచారణ సాగినట్టు సమాచారం. వారి తదుపరి ప్రణాళికలు ఏమిటి? రాష్ట్రంలో ఏవైనా విచ్ఛిన్నకర చర్యలకు ప్లాన్ చేశారా? అన్న విషయాలపై పోలీసులు ప్రశ్నలు కురిపించారు. కస్టడీ గడువు ముగియడంతో, పోలీసులు నిందితులను వైద్య పరీక్షల అనంతరం విజయవాడ కోర్టులో హాజరుపరిచారు. నిందితుల నుంచి సేకరించిన ప్రాథమిక ఆధారాలను, విచారణ నివేదికను పోలీసులు న్యాయమూర్తికి సమర్పించారు. పోలీసుల వాదనలను విన్న న్యాయస్థానం, నిందితులకు ఏప్రిల్ 20 వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పోలీసులు వారిని తిరిగి జైలుకు తరలించారు. ఈ కేసులో మరింత సమాచారం కోసం నిందితుల డిజిటల్ పరికరాలను (ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు) ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు తెలుస్తోంది.

## వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు

**మరోమారు పిటిషన్ దాఖలు చేసిన సునీత**



**హైదరాబాద్, ఏప్రిల్ 13 :** మాజీమంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తు వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తును కొనసాగించేలా కేంద్ర దర్యాప్తు సంస్థకు ఆదేశాలు ఇవ్వాలంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను వివేకా కూతురు సునీతా రెడ్డి దాఖలు చేశారు. ఈ కేసులో కొన్ని కోణాలపై సీబీఐ పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయలేదని, పలు అనుమానాలకు సమాధానాలు రాలేదని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అందువల్ల మరింత సమగ్ర తదుపరి దర్యాప్తు జరపాలని హైకోర్టును కోరారు. ఈ కేసు ఇప్పటికే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ దర్యాప్తులో ఉంది. గతంలో సీబీఐ కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం కొన్ని వ్యక్తుల మధ్య జరిగిన ఫోన్ కాల్ డేటా సహా పలు సాంకేతిక ఆధారాలను పరిశీలించి దర్యాప్తు చేపట్టింది. తదుపరి దర్యాప్తులో కొందరి పాత్ర లేదని పేర్కొంటూ సీబీఐ కోర్టుకు ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేసింది. అయితే ఈ దర్యాప్తుపై పిటిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సునీతా రెడ్డి తన పిటిషన్‌లో పలు కీలక విషయాలను పేర్కొన్నారు. పలు సందేహాలకు సీబీఐ దర్యాప్తులో సమాధానం రాలేదని తెలిపారు. కొన్ని కోణాల్లో విచారణ పూర్తిగా జరగలేదని అన్నారు. ఈ కేసులోని కొన్ని అనుమానాస్పద అంశాలను విస్మరించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అందువల్ల సీబీఐ కోర్టు ఉత్తర్వులను రద్దు చేసి, కేసులో ఇంకా స్పష్టత లేని అంశాలపై మరింత దర్యాప్తు చేయాలని ఆదేశించాలంటూ ఆమె హైకోర్టును అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోంది.

## శవరాజకీయాలుల్లో జగన్ దిట్ట

**తండ్రి చనిపోతే సీఎం కోసం పైరవీలు**

**మంత్రి అచ్చన్నాయుడు విమర్శలు**



**అమరావతి, ఏప్రిల్ 13:** శవరాజకీయలు నెరపడంలో జగన్ దిట్ట అని, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ తన తండ్రి శవం పక్కన ఉండగానే ముఖ్యమంత్రి కుర్చీ కోసం సంతకాలు సేకరించిన ఘనుడని సెటైర్లు గుప్పించారు. ఆయన శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డి చరిత్ర ఈ రాష్ట్రానికి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. ఆనాడు జగన్‌కు ఉన్న అధికార దాహం చూసే, ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లు ఇచ్చి వైసీపీ అడ్రస్ గల్లంతు చేశారని అచ్చెన్నాయుడు విమర్శించారు. జనం ఆయనను ఛీత్కరించుకున్నా.. ఇంకా సిగ్గులేకుండా అమరావతిపై అబద్దాలు, మావిగన్ అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారా..? అని ధ్వజమెత్తారు. అమరావతిని అక్షయపాత్రగా మార్చి తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే.. జగన్ అండ్ కో అవినీతికి అది కామధేనువులా కనిపించడం మీ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజలు పెట్టిన వాత ఇంకా పచ్చిగానే ఉందని, అది మర్చిపోయి మాట్లాడితే మళ్లీ అదే గతి పడుతుందని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# డీ-రెగ్యులేషన్ ఫేజ్-3పై ముందస్తు చర్చలు

మొదటి పేజీ తరువాయి

తీసుకురావాలని సీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. పర్మిషన్లు, లైసెన్సులను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలని సీఎం చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. ప్రజల భద్రత, పర్యావరణం వంటి అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. వేధింపులు లేకుండా థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. అటవీ చట్టాలను వీలైనంత మేరకు సరళీకరించాలని కేంద్ర బృందానికి సూచించారు. ఫైర్ సేఫ్టీకి సంబంధించి నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్ర నిబంధనలు పెట్టాలని ఆదేశించారు. డబుల్ లైసెన్సింగ్ తరహా పద్ధతులను తప్పించాలని దిశానిర్దేశం చేశారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే జీవిత కాలం చెల్లుబాటు కావాలని సూచించారు. మే నెలాఖరులోగా డీరెగ్యులేషన్ ఫేజ్-2 అమల్లోకి వచ్చేలా చూడాలని.. ఆ మేరకు ఆర్డినెన్సులు తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు.

**దరఖాస్తు ప్రక్రియను ఆన్‌లైన్ చేయాలి..**

దరఖాస్తు నుంచి అనుమతుల వరకూ మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఫేజ్-2 అమలు తర్వాత పరిశ్రమల అనుమతుల ఏర్పాటుకు ఇప్పుడున్న ప్రక్రియలో 40 శాతం మేర సమయం తగ్గాలని సూచించారు. పరిశ్రమలకు అనుమతులు, నిబంధనలను సడలించే విషయంలో తమ ప్రతిపాదనలకంటే ఏపీ చాలా ముందుందని కేంద్ర స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ తెలిపారు. తాము ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్ర బృందానికి సీఎం వివరించారు.



**ఏఐ టూల్స్ వినియోగానికి పెద్దపీట వేయాలి..**

ప్రజలకు సేవలు అందించడం కోసం స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాన్ని అవలంబిస్తున్నట్లు సీఎం స్పష్టం చేశారు. డీ-రెగ్యులేషన్ ఫేజ్-3ను చేపడుతున్నారా అని స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్‌ను అడిగారు. జూన్ నుంచి ఫేజ్-3పై పని చేస్తామని సందీప్ పౌండ్రిక్ చెప్పారు. ఫేజ్-3లో టెక్నాలజీ అనుసంధానం, ఏఐ టూల్స్ వినియోగానికి పెద్దపీట వేయాలని స్టీల్ సెక్రటరీకి సీఎం సూచించారు. డేటా లేక్, రియల్ టైం డేటా, సీఎఫ్ఎంఎస్, అవేర్-2.0, వాట్సాప్ గవర్నెన్స్ వంటి వ్యవస్థలను తాము వినియోగిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రాష్ట్రపతితో మంత్రి లోకేశ్ భేటీ

**'అమరావతి' బిల్లు ఆమోదంపై కృతజ్ఞతలు**

**చంద్రబాబు విజనరీ లీడర్: రాష్ట్రపతి ప్రశంస**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13 :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సోమవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఎన్డీయే ఎంపీల బృందంతో కలిసి వెళ్లిన ఆయన, అమరావతిని ఏపీ శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు రాష్ట్రపతికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భేటీ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై ప్రశంసల జల్లు కురిపించారు. చంద్రబాబు అత్యంత తెలివైన (ఇంటెలిజెంట్), విజనరీ లీడర్ అని ఆమె కొనియాడారు. రాజధాని నిర్మాణం కోసం రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాల భూమిని ఇవ్వడం దేశ చరిత్రలోనే హర్షణీయమని, ఇందుకు కృషి చేసిన చంద్రబాబు గొప్ప నాయకుడని ఆమె అభినందించారు. రాష్ట్రపతి నిర్ణయంతో రాజధాని రైతులు, ఐదు కోట్ల ఆంధ్రులు ఎంతో సంతోషంగా ఉన్నారని లోకేశ్ ఈ సందర్భంగా ఆమెకు వివరించారు.

**వైసీపీ తీరుపై ఎంపీల మండిపాటు**



రాష్ట్రపతితో భేటీ అనంతరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు మీడియాతో మాట్లాడారు. అమరావతి విషయం లో దేశమంతా ఒకవైపు ఉంటే, వైసీపీ మాత్రం మరోవైపు ఉండి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుల త్యాగాలకు గౌరవం దక్కుతుంటే, వైసీపీ నేతలు మాత్రం అవినీతి అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. మావిగన్ పేరుతో జగన్ మోహన్ రెడ్డి ప్రజలను మభ్యపెడుతున్నారని, రాజధానిని అడ్డుకుంటూ ఐదు కోట్ల ఆంధ్రులను అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతిని కలిసేందుకు మంత్రి లోకేశ్ బృందం ఆదివారం సాయంత్రమే ఢిల్లీకి చేరుకోగా, నేడు రాష్ట్రపతి భవన్‌లో ఈ భేటీ జరిగింది. రాజధాని నిర్మాణానికి కేంద్రం, రాష్ట్రపతి కార్యాలయం నుంచి లభిస్తున్న మద్దతు పట్ల కూటమి నేతలు హర్షం వ్యక్తం చేశారు.

# పట్టణ ప్రజలకు భారీ ఊరట

**ఆస్తిపన్ను వడ్డీలో 50% రాయితీ!**

**ఏప్రిల్ 30 వరకు 'గోల్డెన్ ఛాన్స్'..**

**ముందస్తు పన్నుపై మరో 5% అదనపు తగ్గింపు**

**అమరావతి, ఏప్రిల్ 13:** పట్టణ ప్రాంతాల్లోని ఆస్తిపన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఆస్తిపన్ను బకాయిలపై పేరుకుపోయిన వడ్డీ భారాన్ని తగ్గించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. 31 మార్చి 2026 నాటికి చెల్లించాల్సిన బకాయిలపై ఉన్న వడ్డీలో ఏకంగా 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోని సామాన్యులకు ఇది గొప్ప అవకాశమని అధికారులు పేర్కొన్నారు. ఈ రాయితీని వినియోగించుకోవాలనుకునే వారు తమ అసలు పన్ను మొత్తాన్ని పూర్తిగా చెల్లించాల్సి ఉంటుంది. అలా చెల్లించిన వారికి, మిగిలిన 50 శాతం వడ్డీని ఒకేసారి చెల్లించే వెసులుబాటు కల్పిస్తారు. ఈ పథకం కేవలం ఏప్రిల్ 30, 2026 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. సీడీఎమ్ఏ కమిషనర్ సంపత్ కుమార్ సూచనల మేరకు, ఈ నిర్ణయం కేవలం 2025-26 ఆర్థిక సంవత్సరపు బకాయిలకు మాత్రమే వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. కేవలం బకాయిలే కాకుండా, నిజాయితీగా పన్ను చెల్లించే వారికి కూడా ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్నును ఏప్రిల్ 30 లోపు ముందస్తుగా చెల్లించే వారికి 5 శాతం అదనపు రాయితీ లభిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపల్ కార్యాలయాల్లోనూ, మున్సిపల్ కార్పొరేషన్లలోనూ ఈ రాయితీ వర్తిస్తుంది. పట్టణాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, పెండింగ్‌లో ఉన్న పన్నులను వెంటనే చెల్లించి వడ్డీ భారం నుంచి విముక్తి పొందాలని అధికారులు ప్రజలను కోరారు. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా లేదా నేరుగా మున్సిపల్ కార్యాలయాల్లో పన్ను చెల్లించవచ్చని తెలిపారు. గడువు ముగిసిన తర్వాత ఎలాంటి రాయితీలు ఉండవని, కాబట్టి ఏప్రిల్ 30 లోపు ఈ సువర్ణ అవకాశాన్ని పట్టణ వాసులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రైలు

**హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన రామ్మోహన్**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 13:** శ్రీకాకుళం జిల్లావాసుల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా మొదటి రెగ్యులర్ రైలు ప్రారంభమైంది. హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. రూ.35 కోట్లతో శ్రీకాకుళం రైల్వేస్టేషన్ అభివృద్ధి చేశామని రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరిందంటూ ఆయన ఆనందం వ్యక్తం చేశారు. 75 ఏళ్ల జిల్లా చరిత్రలో తొలిసారిగా శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రెగ్యులర్ రైలు సర్వీస్ ప్రారంభమైందని తెలిపారు. త్వరలో మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పూర్తవుతుందని తెలిపారు. ఇక హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు శ్రీకాకుళం రోడ్ నుంచి ప్రతి సోమవారం, తిరుపతి నుంచి ప్రతి ఆదివారం అందుబాటులో ఉంటుంది. గతంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు చొరవ తీసుకుని శ్రీకాకుళం నుంచి తిరుపతికి రైలు నడపాలని రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ని కోరారు. వెంటనే స్పందించిన రైల్వేమంత్రి ఈ ప్రతిపాదనలపై అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో రెగ్యులర్ రైలును మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈక్రమంలో తాజాగా శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ నుంచి తిరుపతికి రైలు నంబర్ 17439/40 హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభమైంది. ఈ హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రతి ఆదివారం సాయంత్రం తిరుపతి నుంచి బయల్దేరుతుంది.. అలాగే ప్రతి సోమవారం శ్రీకాకుళం రోడ్డు నుంచి బయల్దేరుతుంది.



# కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో డా. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి

■ ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాస్ రెడ్డి





**కొడంగల్ మున్సిపల్, ఏప్రిల్,13(సమయం న్యూస్) :** కొడంగల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్. ఎస్. ఎస్ యూనిట్లు మరియు రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రజా స్వామ్యానికి పునాదియైన, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించి ప్రజాస్వామ్యానికి ఊపిరిలూదిన మహ నీయుడు డా. బి. ఆర్. అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల పరిరక్షణకు మరియు సామాజిక న్యాయ సాధనకు అనేక పరిరక్షణలున్నాయన్నారు. ఆర్టికల్ 14 సమానత్వాన్ని, ఆర్టికల్ 15 వివక్ష నిర్మూలనను, ఆర్టికల్ 17 అంటరానితనం నిషేదాన్ని, ఆర్టికల్ 21 వ్యక్తిగత స్వేచ్ఛను,ఆర్థికల్స్ 25-28 మత స్వాతంత్యాన్ని భారత పౌరులకు కల్గిస్తాయన్నారు. వ్యక్తి ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినపుడు ఆర్టికల్ 32 లేదా రాజ్యాంగ పరిహార హక్కు ద్వారా సుప్రీంకోర్టులో సాధించవచ్చునన్నారు. అందువల్లనే డా. బి. ఆర్. అంబేద్కర్ ఈ హక్కును రాజ్యాంగానికి గుండె మరియు ఆత్మ గా పేర్కొన్నారన్నారు. అంబేద్కర్ సామాజిక సమానత్వం, కుల నిర్మూలన, మహిళా సాధికారత, మరియు అణగారిన వర్గాల విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాల విముక్తికి, సామాజిక న్యాయం మరియు సమానత్వ సాధనకు "విద్య నేర్వండి, పోరాటం చేయండి, సంఘటితం అవ్వండి" అను గొప్ప పిలు పునిచ్చారన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగానికి అను గుణంగా నడుచుకొని రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టాలని ప్రిన్సి పాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ. క్యూ. ఎ. సి కోఆర్డినేటర్ టి. రాంబాబు, ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం అధికారి డా. ఇ. సోమ్లా, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు యం. నారాయణ ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్రైవ్ - అలైవ్ కార్యక్రమ గోడ పత్రిక ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.



**హైదరాబాద్ ఏప్రిల్13( సమయం న్యూస్). :** ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తేదీ 13 ఏప్రిల్ నుండి 18 ఏప్రిల్ వరకు (6) రోజులు అరెవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాల నిర్వహణ పోస్టర్, గోడపత్రిక సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్, ఆవిష్కరించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ARRIVE - ALIVE రోడ్డు భద్రత కార్యక్రమంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పాల్గొనాలని, అన్ని విభాగాల సిబ్బంది, టూ వీలర్ వాళ్ళు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి, వాహనం నడపరాదని, సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, అతివేగంగా వాహనాలు నడ పరాదనీ, ఓవర్టేక్ చేయరాదని, బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ జిబ్రా క్రాసింగ్ పాటించాలని తెలిపారు, 13, వతేదీన రోడ్ సేఫ్టీ, రవాణా భద్రత వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాల ప్రారంభం రోడ్ సేఫ్టీ మెటీరియల్ పంపిణీ, ముఖ్య కుడళ్ళు, హైవేలపై బ్యానర్ల ప్రదర్శన, 14, తేదీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాల వద్ద రోడ్డు సేఫ్టీ ప్రతిజ్ఞ కార్యక్రమం, 15, హెల్మెట్ల వాడకం పై అవగాహన, ముఖ్య జంక్షన్ లలో హెల్మెట్లు ధరించి బైక్ ల ర్యాలీ ల నిర్వహణ,16వ తేదీన సీట్ బెల్ట్ ధరించడం పై అవగాహన కార్యక్రమం , 17 వ తేదీన ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో వాహనాల తనిఖీలు నిర్వహించి హై స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్, సీట్ బెల్ట్ వయోలేషన్స్ పై సంయుక్తం గా నిర్వహించి అవగాహన చేయుట,

**18 వ తేదీ న ఆరోగ్య శిబిరాల ఏర్పాటు మరియు కార్యక్రమ ముగింపు వేడుకలు**

విద్యాసంస్థలు ప్రభుత్వ కార్యాలయాలు బహిరంగ ప్రదేశా లలో ఆర్టీసీ బస్టాండ్లు రైల్వే స్టేషన్లు ఆటో, టాక్సీ జనసా ంద్రత అధికంగా ఉండే ప్రదేశాలను ట్రాఫిక్ రూల్స్ ఈ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే తమకే మంచిదని ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా ఉండవచ్చని తెలిపారు, జిల్లాలో ఇప్పటికే ట్రాఫిక్ రూల్స్ హెల్మెట్, రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరు గుతుందని అన్నారు,ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి జైపాల్ రెడ్డి, డిపిఆర్ఓ రాజేం ద్రప్రసాద్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్, పాల్గొన్నారు.



# విజ్ఞాన జ్యోతి యాత్రను విజయవంతం చేయండి.

■ వర్ధన్న పేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు.

■ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పండుగలా ఘనంగా నిర్వహిద్దాం

**హన్మకొండ ఏప్రిల్13( సమయం న్యూస్). :** వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు గారి ఆధ్వర్యంలో హరిత కాకతీయ హోటల్ జరిగిన సమావేశం ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా "విజ్ఞాన జ్యోతి యాత్రను " ఘనంగా నిర్వహించేందుకు గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు స్థానిక సన్నాహ సమావేశం నిర్వహించడం జరిగింది అణగారిన వర్గాల హక్కుల సాధనకు ఆయన చేసిన పోరాటం సమాజానికి మార్గదర్శకంగా నిలిచిందనిప్రజలందరూ పాల్గొని పండుగలా నిర్వహించాలని కుల, మత విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ ఐక్యంగా కలిసి జ్ఞాన జ్యోతి యాత్ర జయప్రదం చేయాలని కోరుతూ ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ సిసిఎల్ చైర్మన్ డిసిసి అధ్యక్షులు ప్రజా సంఘాలు కుల సంఘాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు మహిళా నాయకులు తరలివచ్చి తెలంగాణ రాష్ట్రంలో లోనే పెద్ద ఎత్తున సమానత్వం కోసం సామాజిక న్యాయం కోసం జ్ఞాన జ్యోతి యాత్ర లో పాల్గొని విజయవంతం కోరుతున్నాను

స్థలం ..యూనివర్సిటీ కాస్ నుండి సాయంత్రం నాలుగు గంటలు మొదలుకొని అంబేద్కర్ సెంటర్ వరకు ముగిస్తుంది

# యోగ శరీరం, మనసు, ఆత్మ మధ్య సమతుల్యత యోగ ద్వారా సాధ్యం

■ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



**హనుమకొండ, ఏప్రిల్ 13,( సమయం న్యూస్).** యోగ శరీరం, మనసు, ఆత్మ మధ్య సమతుల్యతను సాధించే మార్గమని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. ప్రజా పాలన--పురోగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సోమవారం హను మకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార ంభించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా యోగాసనాలు చేసి పాల్గొన్న వారిలో ఉ త్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగ మన భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగమని, ఇది వేల సంవత్సరాల చరిత్ర కలిగిన జీవన విధానమని తెలిపారు. నేడు యోగ ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, అన్ని దేశాల్లో ప్రజలు దీనిని ఆచరిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని పేర్కొన్నారు. యోగ కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా, మనసు, ఆలోచనలు, జీవనశైలిని సానుకూల దిశగా మలిచే శక్తివంతమైన సాధనమని కలెక్టర్ అన్నారు. ప్రతిరోజూ యోగ సాధన చేయడం ద్వారా ఒత్తిడి, ఆందోళనలు తగ్గి, శరీరానికి శక్తి, మనసుకు ప్రశాంతత లభిస్తాయని వివరించారు. ప్రస్తుత కాలంలో ఉ ద్యోగులు దైనందిన జీవితంలో పని ఒత్తిడితో ఆరోగ్యం పట్ల సరైన శ్రద్ధ వహించకపోవడం వల్ల వివిధ వ్యాధులు దరిచేరుతున్నాయని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ప్రతిరోజూ క్రమం తప్పకుండా యోగ చేయడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక సమతుల్యత పెంపొందడంతో పాటు వ్యాధులను దూరం చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా యోగకు పెరుగుతున్న ఆదరణ మన సంస్కృతికి గర్వకారణమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ యోగను తమ దైనందిన జీవితంలో భాగంగా అవలంబించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు రవీంద్ర చారి, జిల్లా పర్యాటక శాఖాధికారి శివాజీ, జిల్లా ట్రెజరీ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పౌరసంబంధాల అధికారి ఆయూబ్ అలీ, డీఈ అరుణ,జిల్లా సహకార అధికారి, సంజీవరెడ్డి, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, తదితర శాఖల అధికారులు, సిబ్బంది యోగాభ్యాసకులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలపై కఠిన చర్యలు

■ రూ.1.50 కోట్ల సిలిండర్లు స్వాధీనం -- నెలలో 2,089 కేసులు నమోదు





**హైదరాబాద్ ఏప్రిల్13( సమయం న్యూస్). :** రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలు, తరలింపుపై పౌరసరఫరాల సంస్థ కఠిన చర్యలు చేపట్టింది. గత నెలరోజులుగా నిర్వ హించిన ఆకస్మిక దాడుల్లో భారీగా సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం తెలిపిన వివరాల ప్రకారం, అక్రమంగా నిల్వ ఉంచిన మరియు తరలిస్తున్న మొత్తం 5,079 డొమెస్టిక్ సిలిండర్లు, అదనంగా 70 చిన్న సిలిండర్లను విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 1.50 కోట్లు. ఈ దాడుల సం దర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 2,089 కేసులు నమోదు చేసి, సంబంధితులపై చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాలు మరియు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేందుకు కమాండ్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా బుకింగ్‌లు, డెలివరీలను రోజువారీగా పర్యవేక్షిస్తున్నారు. గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలు, తరలింపు లేదా డెలివరీలో జాప్యం వంటి అంశాలపై ఫిర్యాదు చేయాలనుకుంటే, ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1967కు కాల్ చేయాలని సూచించింది.

# పుస్తకం మనిషికి మౌన గురువు

---TUWJ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ



**గజ్వేల్ ఏప్రిల్13( సమయం న్యూస్). :** మనిషికి మంచి గుణాలు నేర్పే మౌన గురువు పుస్తకమేనని, పుస్తకం చదవడమంటే కొత్త ప్రపంచాన్ని అనుభవించడమేనని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఖఔజే) రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అన్నారు.

ఆదివారం నాడు గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో గల సేంట్ మేరీస్ ఉన్నత పాఠశాల రజతోత్సవ వేడుకల్లో భాగంగా "ఇంటింటా గ్రంథాలయం" అనే వినూత్న కార్యక్రమం ప్రారంభ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బాల్యం నుండే పుస్తకాలు చదివే అలవాటు కలిగి ఉన్న తాను, ఆ పుస్తకాలు అందించిన జ్ఞానంతోనే ఇవ్వాల్టి సభలో నిర్భయంగా మాట్లాడ గలుగుతున్నానని విరాహత్ అలీ స్పష్టం చేసారు. జీవితంలో మనకు సరైన మార్గం చూపే నిజమైన స్నేహితుడు పుస్తకమేనని ఆయన అన్నారు. నేటి సమాజంలో సాంకేతిక పోకడలతో పుస్తకాలకు విలువ లేకుండా పోతుందని, చారిత్రాత్మక ఎన్నో గ్రంథాలయాలు నేడు నిరాధరణకు గురవ్వడం విచారకరమన్నారు. ఈ క్రమంలోనే పుస్తకాలకు పఠనకు పూర్వవైభవం తెచ్చే ప్రయత్నం చేస్తున్న సేంట్ మేరీ పాఠశాల యాజమాన్యాన్ని విరాహత్ అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, గజ్వేల్ మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్, పాఠశాల కరస్పాండెంట్ ఇన్నారెడ్డితో పాటు విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమని సద్వినియోగం చేసుకోవాలి

■ జిల్లా టీబీ నిర్మూలన అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్





**తాండూర్ మండలం, ఏప్రిల్,13(సమయం న్యూస్) :** 99 రోజుల టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా టీబీ నిర్మూలన అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ సూచించారు. సోమవారం తాండూర్ మండల పరిధి లోని చెంగేస్పూర్ గ్రామంలో నిర్వహించిన క్యాంపులో ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం జ్వరం రావడం, ఆకలి లేకపోవడం లాంటి లక్షణాలు ఉన్న వారు వెంటనే తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాంపులో 145 మందికి పరీక్షలు నిర్వ హించగా 25 మందికి తేమడ పరీక్షలు, 60 మందికి ఎక్స్రేలు తీసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి వీరప్ప, మీనా అనూష , ఏఎన్ఎం శ్రీదేవి , ఆశా సునీత రమాదేవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 48 ఫిర్యాదులు

- ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి.



**నారాయణపేట, ఏప్రిల్,13(సమయం న్యూస్) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను అదనపు కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న అదనపు కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల ను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 48ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ.రామచందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు పాలిటెక్నిక్ ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

- కోదండరాములు. జిల్లా సంక్షేమధికారి

**జనగాం ఏప్రిల్13( సమయం న్యూస్). :** శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థ హైదరాబాద్ నందు పాలిటెక్నిక్ డిప్లమో కోర్సులకు 2026-2027 విద్యాసంవత్సరానికి గాను తల్లిదండ్రులు కోల్పోయిన ( అనాథ ) బాలికలు , తల్లి లేదా తండ్రిని కోల్పోయిన బాలికలు (పాక్షిక అనాథ), పేదరికంలో ఉన్న బాలికలు ,అక్రమ రవాణాకు గురి అయిన బాలికలు , సంరక్షణ కేంద్రలో ఉన్న బాలికలు మరి యు మహిళా సంస్థలో ఉన్న బాలికలు మాత్రమే. పదవ తరగతి పూర్తి చేసినటువంటి బాలికలకు ఏటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా శ్రీ కోదండరాములు జిల్లా సంక్షేమ అధికారి మహిళా, పిల్లల, దివ్యాంగుల మరియు వయో వృద్ధుల శాఖ గారు ఒక ప్రకటనలో తెలిపారు.

3 సంవత్సరాల ఈ క్రింది డిప్లమో కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానించబ డుతున్నాయి.

1. డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్
2. డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ ఒ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్
3. డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్
4. డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ ఒ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్
5. డిప్లొమా ఇన్ సెమీకండక్టర్ టెక్నాలజీ
6. డిప్లొమా ఇన్ ల్యాండ్‌స్కేప్ డిజైన్

ఈ క్రింది ధృవపత్రాలను జత చేసి దరఖాస్తు చేయగలరు.

1. కులం (అనాథ బాలికలకు అవసరం లేదు ) 2. ఆదాయ ధృవీకరణ (అనాథ బాలికలకు అవసరం లేదు ) 3. మరణ ధృవీకరణ పత్రములు 4. బోనో ఫైడ్. 5. స్టడీ సర్టిఫికేట్ 06. 02 పాస్పోర్ట్ సైజు ఫొటోస్.

అర్హత,అప్లికేషన్ ఫారం మరియు ఇతర వివరములకు కొరకు https://jangaon .telangana.gov.in వెబ్సైట్ చూడగలరు. అర్హత గల బాలికలు పైన తెలిపిన డిప్లమో కోర్సులకు దరఖాస్తు ఫారంనకు సంబంధిత ధృవపత్రాలను జతచేసి బాలరక్షా భవన్,ఆఫీస్ అఫ్ ది డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్, గ్రౌండ్ ఫ్లోర్ నెంబర్.+6, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము, సూర్యాపేట రోడ్, జనగాం పట్టణం నందు 20.05.2026 తేది లోపున దరఖాస్తులు సమర్పించాలి. ఇతర వివరాలకు, ౹ా/శీ మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ జనగామ జిల్లా ను సంప్రదించగలరు.జిల్లా సంక్షేమ అధికారి, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ,జనగామ జిల్లా.

# గొల్లపల్లిలో నిలిచిపోయిన మిని వాటర్ ట్యాంకర్

- ప్రజలకు ఇబ్బందులు



**రాయపోల్, ఏప్రిల్ 13:** రాయపోల్ మండలంలోని గొల్లపల్లి గ్రామపంచాయతీకి చెందిన వాటర్ ట్యాంకర్ ఏడాది కాలంగా పనికిరాక మూలకు పడిఉండడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.టైర్ పంక్చర్ కావడంతో వాహనం నిలిచిపోయినప్పటికీ, ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడం పట్ల గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.హరిత హారం లో భాగంగా నాటిన మొక్కలకు నీరు పట్టాలన్నా,గ్రామంలో వివాహాలు, శుభకార్యాలు, అత్యవసర పరిస్థితుల సమయంలో నీటి అవసరం ఎక్కువగా ఉండే నేపథ్యంలో ట్యాంకర్ లేకపోవడం ప్రజలకు ఇబ్బందిగా మారింది.ప్రైవేటుగా ట్యాంకర్లు తెప్పించుకోవాల్సి రావడంతో అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందని వారు చెబుతున్నారు.గ్రామపంచాయతీ పరిధిలో ప్రాధాన్యత కలిగిన ఈ సౌకర్యం ఏడాదిన్నరకి పైగా నిర్లక్ష్యానికి గురవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ట్యాంకర్‌కు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# ఘనంగా ప్రారంభమైన “అరైవ్ అలైవ్” కార్యక్రమం

- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత
- రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.



**వికారాబాద్, ఏప్రిల్,13(సమయం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో “అరైవ్ అలైవ్” (ఘాతీతీఱఙవ ాశ్రీఱఙవ) కార్యక్రమం ఈ రోజు ఘనంగా ప్రారంభమైంది. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఖూా నేతృత్వంలో ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించనున్న ఈ అవగాహన వారోత్సవాల మొదటి రోజున, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్వెల్లి గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా ఎస్పీ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ప్రాణం విలువైందని, రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం నిబంధనలు అమలు చేయడం వల్ల మాత్రమే కాకుండా, ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే ప్రమాదాలను అరికట్టగలమని ఆయన పేర్కొన్నారు కేవలం అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ ఫోన్ వాడటం వంటి చిన్నపాటి నిర్లక్ష్యాలే పచ్చని కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిలిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడమే “అరైవ్ అలైవ్” ప్రధాన ఉద్దేశమని తెలియజేయడం జరిగింది. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఖూా మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ మరియు ఇతర శాఖలు సమన్వయంతో పని చేస్తాయని తెలిపారు. ప్రతి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన 8 నుండి 9 మంది సభ్యులతో ‘గ్రామ స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీలను’ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, డాక్టర్లు, అంగన్‌వాడీ మరియు ఆశా వర్కర్లు, య-ువజన సంఘాలతో పాటు కనీసం ముగ్గురు మహిళా సభ్యులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, వీరంతా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేసి ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ప్రతి ౹ాసూ మరియు వీూణూ తమ పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం, తెరిచి ఉన్న బావులను మూసివేయడం, రోడ్లకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించడం వంటి పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టాలని ఆదేశించారు.ట్రాక్టర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది .ముఖ్యంగా చీకటి ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేయడం మరియు రోడ్ల సమతలీకరణకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రచారం కోసం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి, సమాచారాన్ని వేగంగా చేరవేస్తామని ఎస్పీ వివరించారు. భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు, నిబంధనల పాటింపునకు సంబంధించి అం దరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా అద నపు కలెక్టర్ ఉమ శంకర్ ప్రసాద్,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,వికారాబాద్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర పోలీస్ అధికారులు, వివిధ శాఖల సమన్వయకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలు ముందు జాగ్రత్త లు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాల పల్లి ఏప్రిల్13( సమయం న్యూస్). :** ఎండలు బారి నుండి రక్షణపై సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ మన జిల్లాకు ఆరంజ్ జోన్ ప్రకటించినట్లు తెలిపారు. వేసవిలో ప్రజలు ఎండలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు ఆరోగ్య రక్షణ చర్యలు పాటించాలని స్పష్టం చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయాల్లో ప్రజలు ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ఉండాలని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ అధికంగా ఉంటుందని ప్రజలు బయటికి వెళ్లొద్దని తెలిపారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బబారిన పడే అవకశాలున్నాయని, తద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. వడదెబ్బకు గురైతే ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఎండల్లో చిన్నారులు, వయోవృద్ధులతో ప్రయాణం చేయొద్దని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వస్తే తలకు ఎండ తగలకుండా గొడుగు, కండువా, టోపితో కవరు చేసుకోవాలన్నారు. తరచుగా మంచినీళ్లు త్రాగాలని సూచించారు. మజ్జిగ, నిమ్మరసం, ఉప్పు పంచదార కలిపిన ద్రావణం, ఓఆరెస్ తీసుకోవాలని తెలిపారు. వదులుగా ఉన్న కాటన్ దుస్తువులు ధరించాలని తెలిపారు. ఎండలు వల్ల చర్మంపై ఎర్రటి దద్దుర్లు, పొడి బారడం లాంటి మార్పులను గమనించాలని తెలిపారు. వేడి వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయక తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రులల్లో వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు 108 కు ఫోన్ చేయాలని అన్నారు. నిల్వ ఉన్న ఆహారం, వేపుళ్లు, ఆరు బయట ఆహార పదార్థాలుకు దూరంగా ఉండటం మంచిదని సూచించారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేపించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా షేడ్ నెట్స్, ఓఅర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్మికులు పనిచేస్తున్న ప్రాంతాల్లో ఎండదెబ్బ తగలకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ప్రోగ్రాం అధికారి డా దేవేందర్, ఆర్డిఓ హరికృష్ణ, డిఆర్డీఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాహన దారులు రహదారి నియమాలతో బాధ్యతతో వాహనాలు నడిపితే రహదారి ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాల పల్లి ఏప్రిల్,13( సమయం న్యూస్). :** సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి, మున్సిపల్, పంచాయతీ రాజ్, వైద్య, శాఖల అధికారులతో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం, అధిక వేగాన్ని నియంత్రించడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం వంటి చర్యలు ప్రమాదాల తగ్గింపుకు కీలకమని తెలిపారు. ముఖ్యంగా యువత రహదారి నియమాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని మైనర్లుకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారులపై సైనేజీలు ఏర్పాటు చేయడం, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. రహదారులపై పశువుల సంచారాన్ని నియంత్రించాలని తెలిపారు..ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి వారం రోజుల పాటు నిర్వహించనున్న “అరైవ్-అలైవ్ ” కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రహదారి ప్రమాదం సంభవించినప్పుడు బాధితులను గంటలోపు ఆసుపత్రికి తరలించడం అత్యంత ముఖ్యమని, అలా సహాయం చేసిన వారికి “రహవీర్ అవార్డు”తో పాటు రూ. 25,000 నగదు ప్రోత్సాహకంగా అందజేయనున్నట్లు తెలిపారు.ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచ్ అధ్యక్షతన రహదారి భద్రతా కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రహదారి నియమాలను పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎఎస్పీ నరేష్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, ఆర్టిఓ సంధాని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూదన్, ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల్లో గోల్డెన్ అవర్ వినియోగం ప్రాణరక్షణకు కీలకం

- బాధితులను ఆసుపత్రికి తరలిస్తే రూ.25 వేల ప్రోత్సాహకం -- కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి, ఏప్రిల్ 13( సమయం న్యూస్). :** రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌ను సమర్థవంతంగా వినియోగిస్తే ప్రాణాలను కాపాడవచ్చని కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన “ఏరైవ్-ఏలైవ్” కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిట్ అండ్ రన్ సహా రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు ప్రభుత్వం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది జిల్లాలో సుమారు 30 మందికి ఈ సహాయం అందినట్లు చెప్పారు.

ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలిస్తే పోలీస్ కేసుల్లో చిక్కుకుంటామనే అపోహలు అవసరం లేదని స్పష్టం చేశారు. బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి ‘రహ వీర్’ పథకం కింద రూ.25 వేల ప్రోత్సాహకం అందిస్తామని పేర్కొన్నారు.ప్రమాదం జరిగిన తర్వాత తొలి గంటను గోల్డెన్ అవర్‌గా పేర్కొంటూ, ఈ సమయంలో సరైన చికిత్స అందిస్తే ప్రాణాలను రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. గోల్డెన్ అవర్‌లో చికిత్సకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందించే చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ పథకాలు త్వరలో అమల్లోకి రానున్నాయని తెలిపారు.రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం వంటి అలవాట్లను పూర్తిగా నివారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, ప్రతి ఇంటిలో పిల్లలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదాల నివారణకు పోలీసులు నిరంతరం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో తహశీల్దార్ భషిరోద్దీన్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేమంగా ఇంటి రండి..మీ కోసం మీ కుటుంబ ఎదురుచూస్తుంది

■ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





**హన్మకొండ ఏప్రిల్13( సమయం న్యూస్). :** వాహనాలపై ప్రయాణించే వాహనదారులు ట్రాఫిక్ నిబందనలు పాటిస్తూ క్షేమంగా ఇంటి రావాలని..మీ రాక కోసం మీ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లో రోడ్డు భద్రతతో పాటు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకుగా నేటి నుండి ఈ నెల 18 తేది వరకు చేపట్టిన ఆరైవ్-ఆలైవ్ కార్యక్రమములో భాగంగా ఎల్కతుర్తి మండలం చింతల్ పల్లి గ్రామంలో ఎల్కతుర్తి పోలీసుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధి పాల్గోన్నారు. ఈ సందర్భంగా చింతల్ పల్లి గ్రామంలో ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా వాహనదారులకు అవగాహన కల్పించి రీతిలో ఎర్పాటు చేసిన బైక్ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్, సెంటర్ జోన్ డిసిపి ధార కవిత, స్థానిక పోలీస్ అధికారులు గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారులతో బైక్ ర్యాలీలో పాల్గోని గ్రామస్తులను ఉత్తేజపరిచారు. అనంతరం గ్రామ పంచాయితీ కార్యాలయము అవరణలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు పోలీస్ కమిషనర్ పాల్గోని గ్రామస్తులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు అప్రమత్తంగా నడపాల్సి వుంటుందని. ముందుగా వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపటంతో పాటు, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ ప్రయాణించడం ప్రమాదకరమని, ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, హెల్మెట్ ధరించి వాహనం నడపటం ద్వారా ప్రమాదాలకు గురైనప్పుడు ప్రమాద భారిన పడకుండా హెల్మెట్‌తో రక్షించబడుతారని, అలాగే యువత అతివేగంగా వాహనాలను నడిపి మృత్యువాత పడవద్దని. రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని. ఈ రోడ్డు ప్రమాదాలు ఎంతో మంది తల్లిదండ్రులకు కన్నీళ్ళకు కారణమవుతున్నాయని. ప్రతి వాహనదారుడు జాగ్రత్తగా వాహనంగా నడపటంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగివుండటంతో పాటు వాటిని అచరించాలని సిపి తెలియజేసారు. అనంతం చింతల్ పల్లి గ్రామంలోని వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి రావలని లేదంటే గ్రామంలో ప్రవేశం లేదని గ్రామ సభలో తీర్మానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా గ్రామస్తులకు హెల్మెట్లను పంపిణీలు చేసారు. ఈ కార్యక్రమములో కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్, కాజీపేట్, హసన్‌పర్తి ఇన్స్‌స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, చేరాలు, ఎల్కతుర్తి, ముల్కనూర్ ఎస్.ఐలు ప్రవీణ్ కుమార్, రాజు, గ్రామ సర్పంచ్ రజితా రవీందర్, మార్కెట్ చైర్మన్ సంతాజీతో ఇతర పోలీస్ అధికారులు, గ్రామస్తులు పాల్గోన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం

-- పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



**హన్మకొండ ఏప్రిల్13( సమయం న్యూస్). :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల పరిధిలో నిర్వహించబడుతున్నాయి.ఈ నేపథ్యంలో సోమవారం హనుమకొండలోని కాలోజి కళాక్షేత్రంలో అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, "రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకం. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగించడం, మితిమీరిన వేగంతో వాహనాలు నడపకపోవడం వంటి ప్రాథమిక నియమాలను తప్పనిసరిగా పాటించాలి. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలి. 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం" అని పేర్కొన్నారు.అనంతరం రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు.పోలీస్ జాగృతి బృందం , తెలంగాణ సాంస్కృతిక సారథి, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు రోడ్డు భద్రతపై నిర్వహించిన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకుని, ప్రజల్లో అవగాహన పెంపొందించాయి. అంతకు ముందు పోలీసుల ఆధ్వర్యంలో కాళోజి కళాక్షేత్రం ఆవరణలో ఏర్పాటుచేసిన స్టాల్స్ లో వరంగల్ కమిషనరేట్ పలు ప్రాంతాల్లో జరిగిన ఘోరమైనరోడ్డు ప్రమాదాలకు గురైన వాహనాలను ఏర్పాటు చేసి, సదరు వాహనం రోడ్డు ప్రమాదానికి గురి కావడానికి గల కారణాలు, ట్రాఫిక్ పోలీసులు వినియోగించే సామాగ్రి ని పోలీస్ అధికారులు ఎంఎల్సీ, పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్లుకు వివరించారు.డిసిపిలు ధార క విత, అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, రవి, అదనపు డిసిపి ప్రభాకరరావు, ఏఎస్పీ శుభం, ట్రాఫిక్ ఏసీ పీలు సత్యనారాయణ, నర్సింహారావు, ప్రశాంత్ రెడ్డి, జితేం దర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న, సుజాత, టి.టి.సి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, హనుమకొండ, కేయుసి, సు బేదారి ఇన్‌స్పెక్టర్లు శివకుమార్, రవికుమార్, రంజిత్‌తో పాటు పోలీసు, రవాణా, రెవెన్యూ శాఖల అధికారులు, ప్రజాప్ర తినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం..రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్
- గ్రామం బాగుంటే దేశం బాగుంటుంది
- 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా Arrive Alive కార్యక్రమం





**దామరిగిద్ద&గుండుమాల్‌మండలం, ఏప్రెల్,13(సమయం న్యూస్) :** గ్రామ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కంకణ బంధువులు కావాలని మరియు వాహనదారులు డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ దామర గిద్ద/గుండుమల్ గ్రామసభలలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో, Arrive Alive కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా "అరైవ్ అలైవ్ " కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు దామరగిద్ద టౌన్/ గుండుమల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం "అరైవ్ అలైవ్ " కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం , డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం , ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి అంశాలేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి , తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనలు కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తాయని తెలియజేసారు. ఇతర మరణాల కంటే రోడ్డు ప్రమాద మరణాలు ఎక్కువగా అవుతున్నాయని రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్నాయని వీటిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరు డిఫెన్స్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేయాలని ఇట్టి కృషి అనేది ప్రతి గ్రామము నుండి మొదలవ్వాలని గ్రామం బాగుంటేనే దేశం బాగుంటుందని తెలియజేశారు.అనంతరం ట్రాఫిక్ నిబంధనలు తెలియజేసేటటువంటి పాంప్లెంట్లు మరియు పోస్టర్లను విడుదల చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిజ్ఞ నిర్వహించారు మరియు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ లు శివశంకర్, సైదులు,ఆర్టిఓ మెగా గాంధీ, తాహేసిల్దార్ తిరుపతయ్య,ఎంపీఓ ఉదయ్, గ్రామ సర్పంచ్ కంకిరెడ్డి, ఉప సర్పంచ్, గ్రూజూ చైర్మన్, ఎస్సై లు రాజు, బాలరాజు మరియు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇంటర్ లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంక్ సాధించినా. జిల్లా కు చెందిన నరాల అంజలిని సన్మానించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.



**భూపాల పల్లి ఏప్రిల్13( సమయం న్యూస్). :** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంక్ సాధించిన నరాల అంజలిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిట్యాల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం మన జిల్లాకు గర్వకారణమని, మన జిల్లా ఖ్యాతిని రాష్ట్ర వ్యాప్తం చేశారని పేర్కొన్నారు. అంజలి సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపిసి గ్రూపులో 418 మార్కులు సాధించిన ప్రణితను, 456 మార్కులు సాధించిన భరణి లోకేష్‌ను కూడా కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధనకు ఉత్తమ విద్యా బోధన చేసిన అధ్యాపకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఇంగ్లీష్ మరియు జువాలజీ అధ్యాపకులు రమేష్, జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజావాణి" కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తు లను సత్వరమే పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులకు ఆదేశం.



**వికారాబాద్, ఏప్రెల్,13(సమయం న్యూస్) :** సోమవారం కలెక్టరెట్ కార్యాలయ సమావేశం హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు విన్నవిస్తూ దరఖాస్తులు సమర్పించా రని కలెక్టర్ తెలిపారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదు పై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాశించారు.ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహనిర్మాణ ము, వ్యవసాయం,ఉపాధి అంశాలపై 138 వినతులు అందాయన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వేగంగా పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై సమయపాలనతో చర్యలు తీసుకొని సమస్య లను పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జడ్ పి సి ఇ ఓ సు-ధీర్,ఆర్ డి ఓ వాసు చంద్ర,డి ఆర్ డి ఓ శ్రీనివాస్, వివిధ శాఖ ల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన కోసం సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్ల నియామకం పూర్తి

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.



**హైదరాబాద్ ఏప్రిల్13( న్యూస్). :** జిల్లాలో జరగనున్న జనగణన కార్యక్రమానికి సంబంధించి సూపర్ వైజర్లు మరియు ఎన్యూమరేటర్ల నియామక ప్రక్రియను పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి కులగణన సంచాలకులు శ్రీమతి భారతి హోళికేరి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు నిర్వహించబడనున్న సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 771 మంది ఎన్యూమరేటర్లు, 134 మంది సూపర్ వైజర్లను నియమించామని ఆయన వివరించారు. జనగణన ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సీపీఓ జవహర్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ నివారణకు ముందస్తు జాగ్రత్తలు అవసరం.

● జిల్లా వైద్య ఆరోగ్య శాఖబాధికారి.

**పెద్ద పల్లి ఏప్రిల్13( సమయం న్యూస్). :** జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఎండ వడదెబ్బ (ఎమ్ ఔుజవ) కారణంగా కలిగే అనారోగ్య సమస్యలు మరియు మరణాలను నివారించేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, పెద్దపల్లి గారు సూచించారు.

**ప్రజలు పాటించాల్సిన ముఖ్యమైన సూచనలు:** మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలి.

బయటకు వెళ్లేటప్పుడు తలపై గుడ్డ/టోపీ ధరించాలి, గొడుగు వాడాలి.

తరచుగా నీరు, ా=ా, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవాలు తీసుకోవాలి.

తేలికపాటి, పలుచని, లేత రంగు దుస్తులు ధరించాలి.

పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎక్కువగా జాగ్రత్తగా ఉండాలి.

ఎండలో ఎక్కువసేపు పని చేయకుండా మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవాలి.

బయట నిలిపిన వాహనాల్లో పిల్లలను ఒంటరిగా వదిలేయకూడదు.

మద్యం, అధిక కాఫీ, టీ వంటి పానీయాలు తగ్గించాలి.

**వడదెబ్బ లక్షణాలు:** అధిక జ్వరం (శరీర ఉష్ణోగ్రత పెరగడం),తలనొప్పి, తల తిరగడం,,వాంతులు, అలసట,,చర్మం ఎర్రబడడం, చెమటలు ఆగిపోవడం,ఈ లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని సూచించారు.జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో హీట్ స్ట్రోక్ చికిత్సకు అవసరమైన సౌకర్యాలు, ా=ా, మందులు సిద్ధంగా ఉంచబడినట్లు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండి, చిన్న జాగ్రత్తలతోనే వడదెబ్బ ప్రమాదాలను నివారించవచ్చు అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి పేర్కొన్నారు.

## యాంకిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుని గృహప్రవేశంలో పాల్గొన్న నాయకులు



**దౌల్తాబాద్ మండలం, ఏప్రిల్ 13(సమయం న్యూస్ ):** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలో యాంకి గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా ఇటీవల ఇంటి నిర్మాణం పూర్తి అయిన లబ్ధిదారుడు యానగుందే నర్సమ్మ-అంజిలాప్ప గారి గృహాన్ని సోమవారం రోజులు ప్రారంభించిన మండల పీసీసీ అధ్యక్షులు వెంకట్ రావు గ్రామ సర్పంచ్ ఏ. మాణిక్యప్ప ఇట్టి గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు బోడి వెంకట్ రెడ్డి. వీరన్న. గ్రామ నాయకులు రవీందర్ రెడ్డి. విష్ణు వర్ధన్ రెడ్డి. సున్నపు శివకుమార్ మల్ రెడ్డి. అజ్మీర్. సున్నపు బసంతు. సున్నపు అశోక్ మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పై పర్సాపూర్ ప్రజలకు అవగాహన

● గ్రామ సర్పంచ్ కన్నం రాధమ్మ ఆధ్వర్యంలో



**కొడంగల్ మండలం, ఏప్రిల్,13(సమయం న్యూస్) :** కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామంలో సర్పంచ్ కన్నం రాధమ్మ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం సోమవారం నాడు నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, టూ వీలర్ పై వెళితే తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కార్లపై వెళ్లేవారు కచ్చితంగా సీటు బెల్టు ధరించాలని ఈ సందర్భంగా గ్రామ సభలో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేసినారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పోలీస్ అధికారి బలరాం మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించినారు. ఇట్టి కార్యక్రమంలో కార్యదర్శి కల్పన, ఉప సర్పంచ్ శివమ్మ, ఆశా వర్కర్ సుజాత, అంగన్వాడీ టీచర్ రేణమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం, మరియు వార్డుమెంబర్లు,యూత్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బైక్ తో కల్వర్ట్ లో పడి కానిస్టేబుల్ నర్సప్ప మృతి

● యాలాల ఎస్సై విఠల్ రెడ్డి





**యాలాల మండలం, ఏప్రిల్,13(సమయం న్యూస్) :** యాలాల ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సోమవారం అందాజు ఉదయం 10:00 గం॥లకు ఫిర్యాదురాలైన కావలి నవనీత ఔ/శీ నర్సప్ప, వయస్సు: 35 సం॥లు, నివాసం: రెడ్డిఘనాపూర్ గ్రామం, బషీరాబాద్ మండలం, ఇచ్చిన ఫిర్యాదు ఏమనగా...తన భర్త ఈరెడ్డిపల్లి నర్సప్ప ాా/శీ పెద్ద కృష్ణ, వయస్సు: 35 సం॥లు, వృత్తి: ఏ.ఆర్. కానిస్టేబుల్ (రాజ చీూ 12419), వికారాబాద్ హెడ్ క్వార్టర్స్‌లో పనిచేయుచున్నాడు. ఈ నెల 11, 12 తేదీలలో జరిగిన బద్రప్ప జాతర బందోబస్తు నిమిత్తం వెళ్ళి,ఆదివారం బందోబస్తు ముగించుకుని లక్ష్మీనారాయణపూర్ రోడ్డు నుండి తాండూరుకు వెళ్లే క్రమంలో...లక్ష్మీనారాయణపూర్ గ్రామ శివారులో గల కల్వర్ట్ రిపేర్ జరుగుతుం డటంతో అక్కడ అందాజు రాత్రి 10:00 నుండి 11:00 గం॥ల మధ్య తన బైక్ (నెంబర్ ూా 34 ు 6671) పై వెళ్తుండగా, కల్వర్ట్ వద్ద ఎటువంటి లైటింగ్ లేకపోవడం మరియు నిబంధనలు పాటించకుండా బ్రిడ్జి నిర్మాణం జరుగుతుం డటంతో,ప్రమాదవశాత్తు అట్టి బ్రిడ్జిలో బైక్‌తో సహా పడి తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే నీళ్లలో పడి చనిపోయాడు.అని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరుగుతుందని యాలాల ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు. విచారణ అనంతరం నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకోబడతాయి ఎస్సై.

# రక్తపు చారలు లేని రోడ్లే లక్ష్యం

● నారాయణపేట సీఐ శివశంకర్,టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు,రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి

● అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు.

● రోడ్డు భద్రత నియమాలు పాటించాలని గ్రామ సభలలో ప్రతిజ్ఞ.

● జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS ఆదేశాల మేరకు





**నారాయణపేట, ఏప్రిల్,13(సమయం న్యూస్) :** అరైవ్ అలైవ్ కార్యక్రమం 4వ దశలో భాగంగా సోమవారం రోజు నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో/ నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించి ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సభ నిర్వహించి అందులో గ్రామ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజల, రిటైర్డ్ ఉద్యోగులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లతో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరంగా అవగాహన కల్పించమనీ తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ముఖ్యంగా గ్రామ కమిటీలు రోడ్డు ప్రమాదాలను కట్టడి చేయడానికి ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. రక్తపు చారలు లేని రోడ్లే లక్ష్యంగా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని అదేవిధంగా ప్రతి ఒక్కరు డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, మద్యం తాగి వాహనం నడపకూడదని, వేగ పరిమితులు పాటించాలని సూచించారు.అదేవిధంగా గ్రామంలో రోడ్డు భద్రతపై నిరంతరం పర్యవేక్షణ జరపడానికి ప్రత్యేకంగా "రోడ్డు భద్రత కమిటీ"ని ఏర్పాటు చేశాము అన్నారు. ఈ కమిటీ గ్రామ-స్థులతో కలిసి రోడ్డు నియమాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.కార్యక్రమం చివరలో గ్రామ ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, సర్పంచ్ లు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు ఇతర ప్రజలు పాల్గొన్నారు.

## ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

● జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి





**నారాయణపేట, ఏప్రిల్,13(సమయం న్యూస్) :** జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి అన్నారు.సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని,ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు. వి.సి.హాల్ నుండి అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి, సిపిఓ కాగా వాహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జన గణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని తెలిపారు.జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సమన్వయంతో ఇండ్ల గణన ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.....



## యాంకి గ్రామపంచాయతీలో రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహణ

**దౌల్తాబాద్ మండలం, ఏప్రిల్ 13(సమయం న్యూస్ ):** 99రోజుల ప్రజా పాలణ ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని యాంకి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ అల్లాపురం మాణిక్యప్ప అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ సమావేశం నిర్వహించి గ్రామ పోలీస్ శాఖ అధికారి చెంద్రశేఖర్, రోడ్డు భద్రత చర్యల గురించి గ్రామస్థులులకు అవగాహనా కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. అశోక్ కుమార్. మండల పీసీసీ అధ్యక్షులు వెంకట్ రావు.నాయకులు బోడి వెంకట్ రెడ్డి. వీరన్న. రవీందర్ రెడ్డి. విష్ణు వర్ధన్ రెడ్డి. సున్నపు శికకుమార్.హాజ్మీర్ మరియు గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు మాజీ సర్పంచ్ పేరి నారాయణ రెడ్డి జ్ఞాపకార్థంగా చలివేంద్రంలో రాగిజావ పంపిణీ




**యాలాల మండలం, ఏప్రిల్,13(సమయం న్యూస్) :** యాలాల మండల కేంద్రంలోని చలివేంద్రంలో కీర్తిశేషులు మాజీ సర్పంచ్ పేరి నారాయణ రెడ్డి జ్ఞాపకర్తంగా వారి కుమారుడు యాలాల మండల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి రాగి జావ పంపిణి చేశారు.ఈకార్యక్రమం లోయాలాల గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారుతి, గొల్ల రాములు,పెద్ద నర్సిములు,చంద్రప్ప, అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఎట్ల ఎర్రవల్లిలో దళితులపై దాడి

● అగ్రవర్ణాల అల్లర్లు - గత చరిత్ర పునరావృతం

● షాబాద్ మండల్ సర్దార్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి వర్గం దళితులపై దాడి





**చేవెళ్ల, ఏప్రిల్ 13 (సమయం న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం ఎట్ల ఎర్రవల్లి గ్రామంలో దళితులపై జరిగిన దాడి తీవ్ర కలకలం రేపింది. ప్రభుత్వం ఎస్సీలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను కాజేయాలన్న ప్రయత్నంలో అగ్రవర్ణాలకు చెందిన కొందరు వ్యక్తులు దళితులపై దౌర్జన్యానికి పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు."మా భూమి మాకు కావాలి" అని గట్టిగా అడిగినందుకే సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి ఆయన అనుచరులు మూకుమ్మడిగా దాడి చేశారని బాధితులు వాపోతున్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించడానికి వచ్చి వెళ్లిన తర్వాత ప్లాట్ల పరిస్థితిని తెలుసుకునేందుకు వెళ్లిన దళితులు, తిరుగు ప్రయాణంలో బీసీ భవన్ సమీపంలో వారిని అడ్డగించి దాడి చేసినట్లు తెలిపారు.ఈ ఘటనలో పలువురు దళితులు గాయపడగా, మరికొందరు ప్రాణభయంతో అక్కడి నుంచి పారిపోయి ప్రాణాలు కాపాడుకున్నామని బాధితులు చెబుతున్నారు. దాడిలో పీసరి సురేందర్ రెడ్డి వర్గానికి చెందిన పలువురు వ్యక్తులు పాల్గొన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గత కొన్ని సంవత్సరాల క్రితం కూడా ఈ గ్రామంలో అగ్రవర్ణాల వారు గుడిలోకి రాకూడదు అనే దానిపై దళితులపై దాడులు జరిపిన విషయం తెలిసిందే. అయినప్పటికీ, ఇప్పటివరకు దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో మరోసారి అగ్రవర్ణాల వారు దళితులపై దాడికి పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు. పోలీసులు వెంటనే బాధితులకు రక్షణ కల్పించి, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని షాబాద్ వ్యాప్తంగా డిమాండ్లు పెరుగుతున్నాయి.ఈ ఘటన దళితుల భద్రతపై మరొకసారి ప్రశ్నార్థకం లేవనెత్తుతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరింది

- భీమ్ భరత్ గారు
- ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన:చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్

షాబాద్ మండలం కేసారం , కొమర బండ గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఈరోజు ఘనంగా ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.. ఈ కార్యక్రమంలో, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య గారు, చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి గారు, షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్ గారు, చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి గారు, అక్తర్ పాషా గారు, నవీన్ గారు,జంగయ్య గారు,రవి గారు, వెంకటరెడ్డి గారు, షాబాద్ సర్పంచ్ అశోక , గ్రామ కమిటీ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ సీనియర్ నాయ కులు , స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చేవెళ్ల నియో తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లావ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన “అరైవ్ అలైవ్” అవగాహనా.

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశాలతో గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన.

**వికారాబాద్, ఏప్రిల్,13(సమయం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల లి”ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక”లిలో భాగంగా, రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించనున్న “అరైవ్ అలైవ్” (ూతీతీఱజవ ూశ్రీఱజవ) కార్యక్రమాలు జిల్లాలో ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ప్రత్యేక ఆదేశాల మేరకు, మొదటి రోజున జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు రహదారి నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించడమే కాకుండా, ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ధారూర్, దౌల్తాబాద్, కోడంగల్, పరిగి, తాండూర్ టౌన్, తాండూర్ రూరల్ (కరంకోట్), దోమ, మోమిన్ పేట, బంట్వారం, మార్పల్లి, చెంగోముల్, నవాబ్ పేట, కుల్కచర్ల, వికారాబాద్, దుద్యాల్ మరియు యాలాల పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికారులు గ్రామ సభలు నిర్వహించి రోడ్డు భద్రతా కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధారూర్,మోమిన్ పేట్ పోలీసులు రహదారి పొదలను తొలగించగా, పరిగిలో నూతన బారికేడ్లను ప్రారంభించారు. దూద్యల జంక్షన్ వద్ద భద్రతా చర్యలకై ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వికారాబాద్, అనంతగిరిపల్లి, అత్తెల్లి ప్రాంతాల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, స్టేషనరీ పంపిణీ చేస్తూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. కుల్కచర్ల మండలం బందేన్ కిచెర్లలో జరిగిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ స్వయంగా పాల్గొని కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ, ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు కృషి చేస్తున్నారు.





# అరైవ్ అలైవ్’ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు

**హన్మకొండ ఏప్రిల్ 13( సమయం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ‘ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక’ 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో “‘అరైవ్ అలైవ్’ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల పరిధిలో నిర్వహించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం హనుమకొండలోని కాలోజి కళాక్షేత్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్సీ శ్రీ బస్వరాజు సారయ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్‌ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై ప్రసంగిస్తూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, బాధ్యతాయ-ుతంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. పోలీసుల కళాజాతా, తెలంగాణ సాంస్కృతిక సారథి, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు రోడ్డు భద్రతపై నిర్వహించిన సామూహిక కార్యక్రమాలు ఆకట్టుకోగా,ప్రజల్లో అవగాహన పెంచి కనువిప్పు కలిగించాయి. అంతకుముందు పోలీసు, రవాణా శాఖల ఆధ్వర్యంలో కాలోజి కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లలో రోడ్డు భద్రతపై ప్రదర్శించిన ఎగ్జిబిట్లను ఎమ్మెల్సీ, పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్లు సందర్శించి తిలకించారుఈ కార్యక్రమంలో డిసిపి లు ధార కవిత, అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, రవి, అదనపు డిసిపి ప్రభాకరరావు, పోలీస్, రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పం చులు, కళాశాల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు





## చేవెళ్ల నియోజకవర్గం నవపేట్ లో మహనీయుల విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్న, స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి దామోదర రాజనర్సింహ, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య





**చేవెళ్ల ఏప్రిల్ 13 (చేవెళ్ల సమయం న్యూస్) :** చేవెళ్ల నియోజకవర్గం లోని నవపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, బాబాసాహెబ్ అంబేద్కర్, గార్ల మహనీయుల విగ్రహాలను తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ,రాష్ట్ర మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, గార్లతో కలిసి చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య కలసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మహనీయుల సేవలను స్మరించుకుంటూ వారి ఆశయాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మహనీయుల ఆశలను నెరవేర్చడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలో, వార్డు మెంబర్లు పార్టీ పెద్దలు, వివిధ గ్రామాల అంబేద్కర్ సంక్షేమ సంఘం సభ్యులు, బాబు జగ్జీవన్ రామ్ సంక్షేమ సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

## షాబాద్ మండలం ఎట్ల ఎర్రవల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య .





**చేవెళ్ల ఏప్రిల్ 13 ( సమయం న్యూస్) :** ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య మాట్లాడుతూ...“పేద ప్రజలకు గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోంది. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఒక భద్రతా కవచం లాంటిది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. చేవెళ్ల నియోజకవర్గంలో కూడా అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం చేపట్టి, వారికి సొంత ఇంటి కలను నిజం చేస్తున్నాం. పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ దంపతులకు సన్మానం

- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు వెంకట నరసయ్య



**కొడంగల్ మున్సిపల్, ఏప్రిల్,13(సమయం న్యూస్) :** కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ ఆర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ దంపతులను సన్మానించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు వెంకట నరసయ్య యాదవ్ సోమవారం బిసి రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ వర్ధంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలో. బీపీ మండల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ దంపతులను ఘనంగా సన్మానించిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు వెంకట్ నరసయ్య




## మహిళల టీ20 వరల్డ్ కప్‌కు భారీ ప్రైజ్ మనీ..

### ఐసీసీ ప్రకటన

**ఢిల్లీ:** మహిళల టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నీ కోసం అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) రికార్డు స్థాయి ప్రైజ్ మనీని ప్రకటించింది. గత 2024 ఎడిషన్‌తో పోలిస్తే ఈసారి నగదు బహుమతిని దాదాపు 10 శాతం పెంచినట్లు వెల్లడించింది. 2024 ఎడిషన్‌లో మొత్తం 7,958,077 డాలర్లు (రూ.70 కోట్లకు పైగా) ప్రైజ్ మనీగా ఉండగా, 2026 మహిళల టీ20 వరల్డ్ కప్ కోసం మొత్తం ప్రైజ్ పూల్‌ను 8,764,615 డాలర్లు (సుమారు రూ.81 కోట్లు)గా నిర్ణయించినట్లు ఐసీసీ తెలిపింది. టోర్నీలో విజేతగా నిలిచిన జట్టుకు రూ.21.8 కోట్లు, రన్నరప్ జట్టుకు రూ.10 కోట్లు అందించనున్నారు. సెమీఫైనల్లో ఓడిన జట్లకు చెరో రూ.6 కోట్లు ఇవ్వనున్నారు. గ్రూప్ దశలో గెలిచిన ప్రతి మ్యాచ్‌కు జట్లకు రూ.29 లక్షలు చెల్లించనున్నారు. అలాగే టోర్నీలో పాల్గొనే ప్రతి జట్టుకు కనీస హామీగా రూ.2.3 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. జూన్ 12 నుంచి ప్రారంభమయ్యే ఈ మహిళల టీ20 వరల్డ్ కప్ టోర్నీలో మొత్తం 12 జట్లు పోటీపడనున్నాయి.

## అమన్, ముకుల్ వెండి పట్టు



**బిష్కెక్:** ఆసియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో భారత యువ రెజ్లర్లు అమన్ సెహ్రావత్, ముకుల్ దహియా రజత పతకాలతో మెరిశారు. ఆదివారం జరిగిన పురుషుల 61కిలోల కేటగిరీ ఫైనల్లో అమన్ 10-13తో క్యాంగ్ ముయాంగ్ కిమ్(కొరియా) చేతిలో పోరాడి ఓడాడు. మరోవైపు పురుషుల 86కిలోల తుది పోరులో ముకుల్ 0-7తో కమ్రాన్ జీగసెమ్‌పౌర్(ఇరాన్)పై ఓటమిపాలయ్యాడు.

## ఆయూష్‌కు రజతం..

### ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్




**నింగ్బో(చైనా):** ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత యువ షట్లర్ ఆయూష్ శెట్టి రజత పతకంతో మెరిశాడు. టోర్నీ ఆద్యంతం అద్భుత ప్రదర్శనతో సత్తాచాటిన ఆయూష్‌కు ఫైనల్లో నిరాశ ఎదురైంది. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో ఆయూష్ 8-21, 10-21తో షి యు కి(చైనా) చేతిలో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకున్నాడు. సెమీస్‌లో ప్రపంచ నంబర్‌వన్ షట్లర్ కునాల్వత్ విదిత్సరన్‌ను చిత్తుచేసి తుదిపోరుకు అర్హత సాధించిన ఈ 20 ఏండ్ల యువ షట్లర్ అదే పోరాట పటిమ కనబర్చలేకపోయాడు. దీంతో గత ఆరు దశాబ్దాలుగా టోర్నీలో పసిడి పతకం కోసం భారత్ నిరీక్షణ ఇంకా కొనసాగుతూనే ఉన్నది. దినేశ్ కన్నా తర్వాత ఫైనల్ చేరిన రెండో భారత షట్లర్‌గా నిలిచిన ఆయూష్ కొత్త చరిత్ర లిఖించే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. 42 నిమిషాల్లోనే ముగిసిన పోరులో చైనీస్ షట్లర్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. షి యు కి..ఆయూష్‌కు ఏమాత్రం అవకాశమివ్వకుండా వరుస గేముల్లో మ్యాచ్‌ను తన సొంతం చేసుకున్నాడు.




# సొంతగడ్డపై సన్ రైజర్స్ గర్జన


- విధ్వంసం సృష్టించిన ఓపెనర్ ఇషాన్ కిషన్ (91)
- 159 పరుగులకే కుప్పకూలిన రాజస్థాన్ రాయల్స్
- చెరో 4 వికెట్లతో అదరగొట్టిన హుస్సేన్, ప్రఫుల్ హింగే
- రాజీవ్ గాంధీ స్టేడియంలో హోరెత్తిన అభిమానులు

**57 పరుగుల తేడాతో ఎస్‌ఆర్‌హెచ్ ఘన విజయం**

**హైదరాబాద్, ఏప్రిల్ 13 (మనసులో మాట):** ఐపీఎల్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ సత్తా చాటింది. బౌలింగ్, బ్యాటింగ్ రెండు విభాగాల్లోనూ సమష్టి కృషితో అదరగొట్టి భారీ విజయాన్ని నమోదు చేసింది. సోమవారం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన లీగ్ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ పై 57 పరుగుల తేడాతో ఎస్‌ఆర్‌హెచ్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ లో ఇషాన్ కిషన్ వీరవిహారం చేయగా.. ఆ తర్వాత బౌలింగ్ లో సాకిబ్ హుస్సేన్, ప్రఫుల్ హింగే నిప్పులు చెరిగారు. అన్ని విభాగాల్లోనూ ఆధిపత్యం చెలాయించిన హైదరాబాద్ జట్టు రాజస్థాన్ కు కోలుకోలేని షాక్ ఇచ్చింది.



### ఉప్పెనలా ఇషాన్ కిషన్




టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ కు దిగిన సన్ రైజర్స్ హైదరాబాద్ కు ఓపెనర్ ఇషాన్ కిషన్ అదిరిపోయే ఆరంభాన్నిచ్చాడు. రాజస్థాన్ బౌలర్లను ఊచకోత కోస్తూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. కేవలం 44 బంతుల్లోనే 91 పరుగులు చేసి తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. అతనికి జతగా హెన్రిచ్ క్లాసెన్ 26 బంతుల్లో 40 పరుగులతో రాణించాడు. చివర్లో నితీష్ కుమార్ రెడ్డి కేవలం 13 బంతుల్లో 28 పరుగులు చేసి మెరుపులు మెరిపించాడు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో హైదరాబాద్ 6 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు సాధించింది. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 2 వికెట్లు తీయగా, రియాన్ పరాగ్, సందీప్ శర్మ తలో వికెట్ పడగొట్టారు. సందీప్ శర్మ 4 ఓవర్లలో ఏకంగా 52 పరుగులు సమర్పించుకోవడం గమనార్హం.

### కుప్పకూలిన రాజస్థాన్

217 పరుగుల కఠిన లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ కు ఆదిలోనే సన్ రైజర్స్ బౌలర్లు చుక్కలు చూపించారు. పదునైన బంతులకు రాజస్థాన్ బ్యాటర్లు విలవిలలాడారు. డొనొవన్ ఫెరీరా 44 బంతుల్లో 69 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. అతనికి తోడుగా రవీంద్ర జడేజా 32 బంతుల్లో 45 పరుగులతో రాణించినా లాభం లేకపోయింది. చివర్లో తుషార్ దేశ్ పాండే 11 బంతుల్లో 25 పరుగులతో పోరాడే ప్రయత్నం చేశాడు. మిగతా బ్యాటర్లంతా ఘోరంగా విఫలం కావడంతో రాజస్థాన్ 19 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది.



## ఐపీఎల్‌కు ఎన్నికల సెగ

### ఆ రెండు మ్యాచ్‌ల షెడ్యూల్ మార్పు

**అహ్మదాబాద్ :** ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌కు మరోసారి ఎన్నికల సెగ తగిలింది. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కారణంగా షెడ్యూల్‌ను ఆలస్యంగా ప్రకటించిన భారత క్రికెట్ నియంత్రణ మండలి ఈసారి మ్యాచ్ వేదికల్లో మార్పులు చేసింది. మాజీ ఛాంపియన్లు గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ వేదికలను మార్చింది. అహ్మదాబాద్‌తో పాటు గుజరాత్‌లోని పలు చోట్ల మున్సిపల్ ఎన్నికలు ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్టు బీసీసీఐ వెల్లడించింది. భారీ స్కోర్ల మ్యాచ్‌లు, ఉత్కంఠ పోరాటాలతో అలరిస్తున్న పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్ షెడ్యూల్ మారనుంది. ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికరంగా మారిన వేళ.. కీలక మ్యాచ్‌ల వేదికలను మార్చింది బీసీసీఐ. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 26న .. అహ్మదాబాద్ స్టేడియంలో గుజరాత్ టైటన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడాలి. అయితే.. గుజరాత్ వ్యాప్తంగా అదే రోజున మున్సిపల్ ఎన్నికలు ఉన్నందున.. వేదికను చిదంబరం స్టేడియానికి మార్చింది బీసీసీఐ. చెపాక్ వేదికగా మధ్యాహ్నం 3:30 గంటలకు గుజరాత్, చెన్నై మ్యాచ్ జరుగనుంది. అలానే మే 21న చెన్నై సొంత మైదానంలో ఇరుజట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్‌ను అహ్మదాబాద్‌కు తరలించారు.



సమయం


www.epaper.samayamdaily.net



# ‘చిరంజీవి’ ఫస్ట్ లుక్ విడుదల..

## కొత్త కాన్సెప్ట్‌తో రాబోతున్న చిత్రం

కికు యనమల, కశిష్ ఖాన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న ‘చిరంజీవి’ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ తాజాగా విడుదలైంది. మెగా బ్రదర్ నాగబాబు చేతుల మీదుగా ఈ పోస్టర్ లాంచ్ చేయగా, చిత్రబృందం ఆయనకు ధన్యవాదాలు తెలిపింది. డెక్స్ట్రోకార్డియా అనే అరుదైన పరిస్థితి నేపథ్యంలో ఈ చిత్రం రూపొందుతోంది. గుండె కుడి వైపున ఉండే సమస్యతో జీవించే యువకుడి కథను ఆసక్తికరంగా, ప్రేరణాత్మకంగా చూపించనున్నారు. తనికెళ్ల భరణి, ఈశ్వరీ రావు, గోపరాజు రమణ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని సాయి వెంకట్ తెరకెక్కిస్తున్నారు. కికు ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దీప్తి నడిమింటి నిర్మిస్తున్నారు. వేసవి విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు.



# పాలక్ ఫ్యాన్స్‌కు ట్రీట్..

## ఫొటోషూట్లతో ఆకట్టుకుంటున్న చిన్నది

యువ నటి పాలక్ తాజా ఫొటోషూట్లతో అభిమానులకు ప్రత్యేక ట్రీట్ ఇస్తోంది. స్టైలిష్ లుక్స్‌తో వరుసగా ఫొటోలు షేర్ చేస్తూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారుతోంది. ప్రతి ఫొటోలో కొత్త స్టైల్‌ను చూపిస్తున్న పాలక్, గ్లామర్‌తో పాటు ఎలిగెన్స్‌ను కూడా బ్యాలెన్స్ చేస్తోంది. ఆమె లుక్స్‌కు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తోంది. సినిమాల్లో అవకాశాలు అందిపుచ్చుకుంటూ ముందుకు సాగుతున్న ఈ బ్యూటీ, సోషల్ మీడియాలోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఫొటోషూట్లతోనే కాకుండా తన స్టైల్‌తో కూడా ట్రెండ్ సెట్ చేస్తోంది.




# మిస్టికల్ థ్రిల్లర్ జానర్‌లో ‘పోచమ్మ’..

## ఆహాలో ట్రైలర్ విడుదల

తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఆహా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్న తాజా వెబ్ సిరీస్ ‘పోచమ్మ’ మిస్టికల్ థ్రిల్లర్‌గా ఆకట్టుకోబోతోంది. అంబటి అర్జున్, శ్రీ పూజా రెడ్డి, స్నేహా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్ ఈ నెల 17 నుంచి స్ట్రీమింగ్ కానుంది. గోల్డ్ సబ్‌స్క్రైబర్లకు ముందుగానే వీక్షణ అవకాశం కల్పించనున్నారు. ఇటీవల విడుదలైన ట్రైలర్ ఆసక్తిని పెంచుతోంది. అడవులతో నిండిన ప్రశాంత వాతావరణంలో ఉన్న ఓ ఇంటి చుట్టూ కథ నడుస్తుంది. ఆ ఇంటి ముందు పోచమ్మ తల్లికి గుడి ఉండగా, ఆ ప్రాంతాన్ని దేవత కాపాడుతుందనే నమ్మకంతో కథ ముందుకు సాగుతుంది. గుడిని, విగ్రహాన్ని తొలగించేందుకు ప్రయత్నించిన వారిపై పోచమ్మ తల్లి ఎలా ప్రతీకారం తీర్చుకుంటుందనే అంశాన్ని ట్రైలర్‌లో రోమాంచకంగా చూపించారు. ఇదే సమయంలో ఒక యువ జంట ప్రేమకథ, వారి జీవితంలో ఎదురయ్యే అడ్డంకులను కూడా హైలైట్ చేశారు. డివైన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కలగలిపిన ఈ సిరీస్ ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. శ్రుతి నాయుడు నిర్మాణంలో, రమేష్ ఇంద్ర దర్శకత్వంలో రూపొందిన ‘పోచమ్మ’పై ఆసక్తి రోజురోజుకు పెరుగుతోంది.



### పసిడి కాంతుల్లో

# మెరుస్తున్న ప్రిషా సింగ్

యువ నటి ప్రిషా సింగ్ తాజా ఫొటోలతో సోషల్ మీడియాలో ఆకట్టుకుంటోంది. పసుపు రంగు చీరలో సంప్రదాయ లుక్‌లో కనిపించిన ఆమె, సింపుల్‌గా ఉండి కూడా స్టైలిష్‌గా మెరిసింది. “నజ్రేన్ సంభాల్ కే... ఆదత్ లగ్ జాతీ హై” అనే క్యాప్షన్‌తో ఈ చిత్రాలను షేర్ చేసిన ప్రిషా, తన లుక్‌తో నెటిజన్ల నుంచి ప్రశంసలు అందుకుంటోంది. హిందీ, తెలుగు చిత్రాల్లో అవకాశాలు అందిపుచ్చుకుంటూ ముందుకు సాగుతున్న ఆమె, ‘గులాబో సితాబో’, ‘స్త్రై’, ‘బడ్డి’ వంటి సినిమాలతో గుర్తింపు పొందింది. సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ, తన ఫ్యాషన్‌తో ట్రెండ్ సెట్ చేస్తోంది.



# ఎస్క్వైర్ కవర్‌పై మెరిసిన రామ్ చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అంతర్జాతీయ స్థాయిలో మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజైన్ ‘ఎస్క్వైర్ ఇండియా’ కవర్ పేజీపై మెరిసి అభిమానులను ఆనందపరిచారు. భారతీయ సినిమాకు గర్వకారణంగా నిలిచిన నటుడిగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన స్టార్‌గా మ్యాగజైన్ ఆయనను ప్రశంసించింది. ఈ కవర్ ఫోటోలో రామ్ చరణ్ సరికొత్త స్టైలిష్ లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. రాయల్, కమాండింగ్ లుక్‌తో ఆయన ఫొటోషూట్ ప్రత్యేకంగా నిలిచింది. ఈ షూట్ కోసం చరణ్ హాంకాంగ్ వెళ్లినట్లు సమాచారం. ఈ ఫోటోషూట్‌లో ఆయన పెట్ డాగ్ ‘రైమ్’ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుతం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ‘పెద్ది’ సినిమాలో నటిస్తున్న చరణ్, ఆ సినిమా కోసం పెంచుకున్న హెయిర్ స్టైల్, గడ్డంతోనే ఈ షూట్‌లో కనిపించారు. దీంతో ‘పెద్ది’లో ఆయన లుక్‌పై అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, మెగా అభిమానులు వాటిని పెద్ద ఎత్తున షేర్ చేస్తున్నారు. ఒకవైపు సినిమాలతో బిజీగా ఉంటూనే, మరోవైపు అంతర్జాతీయ బ్రాండ్లకు అంబాసిడర్‌గా ఎదుగుతున్న రామ్ చరణ్ గ్లోబల్ స్థాయిలో తన స్థాయిని మరింత బలపరుచుకుంటున్నారు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10,




# మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోడీ కపట నాటకం

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు విమర్శ

**విశాఖపట్టణం, ఏప్రిల్ 13:** మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోడీ ప్రభుత్వం కపట నాటకం ఆడుతుందని సీపీఎం నేతలు మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ చర్చ చేస్తుందని ఆగ్రహించారు. 2023లోనే చట్టం అయినప్పుడే 2011 జనాభా లెక్కల ఆధారంగా చట్టాన్ని అమలు చేయాలని సీపీఎం కోరిందని తెలిపారు. అప్పుడు డిలిమిటేషన్, సీట్ల పెంపుదల, సెన్సస్ అయిన తరువాత అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం మాయమాటలు చెప్పిందని తెలిపారు. కానీ ఇప్పుడు అవేమి జరగకపోయినా మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ కోసం 3రోజుల పాటు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని ఆగ్రహించారు. బిల్లుకి మద్దతు ఇవ్వాలని ప్రధాని మోడీ రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లకు లేఖ రాయడం నాటమని తెలిపారు. రాష్ట్రాల ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకోకుండా, కేంద్రం నిర్ణయాలను అమలు చేయాలని ఏకపక్ష వైఖరిని ఖండిస్తున్నట్లు తెలిపారు. డిలిమిటేషన్ ను జనాభా ప్రాతిపదికన కాకుండా సీట్ల పెంపుదలను బట్టి అమలు చేయాలని అనేక రాష్ట్రాలు ప్రతిపాదించాయని తెలిపారు. డిలిమిటేషన్ తో సంబంధం తేకుండా మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం పాల్గొన్నారు.

# టీటీడీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి చేతివాటం

## లగేజ్ కౌంటర్ వద్ద వసూళ్లకు దిగడంతో సస్పెన్షన్

**తిరుమల, ఏప్రిల్ 13 :** కలియుగ దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనంకు వెళ్లే సమయంలో ఎంటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, ఇంకా మరికొన్ని వస్తువులు తీసుకెళ్లడం నిషిద్ధం. అయితే అలాంటి వాటిని దర్శనంకి ముందే భద్రపరుచుకొనేందుకు టీటీడీ కొన్ని ప్రత్యేక సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తుంది. భక్తుల సేవలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్న టీటీడీ ఈ విషయమై మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమలలోని లగేజీ కౌంటర్ వద్ద భక్తుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసిన ఘటనపై స్పందించిన టీటీడీ, సంబంధిత ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని విధుల నుండి తొలగించింది. తిరుమల లగేజీ సెంటర్‌లో నరసింహారెడ్డి అనే వ్యక్తి భక్తుల నుంచి డబ్బులు తీసుకుంటున్నట్లు టీటీడీ దృష్టికి వచ్చింది. ఈ వ్యవహారంపై వెంటనే చర్యలు తీసుకున్న అధికారులు, అతడిని ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ ఘటనకు సంబంధించి టీటీడీ స్పష్టంగా తెలిపింది. తిరుమలలో లగేజీ డిపాజిట్ సేవలు పూర్తిగా ఉచితంగా అందించబడుతున్నాయి. భక్తులు తమ సామాను భద్రపరచడానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని.. ఈ విషయంలో ఎవరైనా డబ్బులు అడిగితే భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అలాగే ఇలాంటి అక్రమ వసూళ్లు ఎక్కడైనా గమనించిన పక్షంలో వెంటనే విజిలెన్స్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9866898630కు సమాచారం ఇవ్వాలని టీటీడీ భక్తులను కోరింది. భక్తుల విశ్వాసాన్ని కాపాడటం, సేవల్లో పారదర్శకతను కొనసాగించడం కోసం టీటీడీ ఇలాంటి చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు.

# మత మార్పిడి జరిగితే 5 ఏళ్లు జైలు శిక్ష

## డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు హెచ్చరిక



**భీమవరం, ఏప్రిల్ 13 :** మత మార్పిడి జరిగితే 5 ఏళ్లు జైలు శిక్ష తప్పదని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు హెచ్చరించారు. కొంతమంది మతమార్పిడి విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రఘురామకృష్ణంరాజు అన్నారు. సోమవారం మత మార్పిళ్లపై రఘురామ మీడియాతో మాట్లాడుతూ.. 'సుప్రీంకోర్టు క్లియర్‌గా చెప్పింది.. ఆర్టికల్ 25 మతం మారే స్వేచ్ఛ ఇచ్చింది. మతతత్వాన్ని మార్చే అధికారం రాజ్యాంగానికి లేదు. దయచేసి హిందూ దళిత సోదరులను మోసం చేయకండి. క్రిస్టియన్‌లకు ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టే హక్కు లేదని అన్నారు. గత నెలలో పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు లోని పెదపేటలో శిథిలావస్థకు చేరిన రామాలయంలో శ్రీరామనవమి పూజలు నిర్వహించేందుకు వెళ్లిన రఘురామకృష్ణరాజుతో పాటు జనసేన నాయకులపైనా కత్తులు, మేకులతో ఆందోళనకారులు దాడి చేశారు. దళితుల ముసుగులో క్రైస్తవులు తమపై దాడికి దిగారని రఘురామ ఆరోపించారు. అన్య మతస్థులు అనుమతిస్తేనే గానీ శ్రీరాముడి దేవాలయానికి వెళ్లి దండ వేయలేని దుస్థితిలో ఉన్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 29వ తేదీన రఘురామకృష్ణరాజు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ఆకివీడు పెదపేటలోని పురాతన రామాలయ పునర్నిర్మాణాన్ని ప్రముఖ హిందూ సంస్థల ఆధ్వర్యంలో.. ప్రముఖ స్థపతి డా. ఈమని శివనాగిరెడ్డి నేతృత్వంలో శిల్పకళ, వాస్తు, ఆగమ శాస్త్రం ప్రకారం.. పూర్తిగా కృష్ణ శిలతో అద్భుతంగా కనీసం 8 శతాబ్దాల పాటు చెక్కు చెదరని విధంగా త్వరలో నిర్మాణం చేపడతాము' అని రాసుకొచ్చారు. అయితే ఇలాంటి ఘటనలు సరికాదన్నారు. ఎవ్వరైనా దళితులుగా ఉంటూ మతం మారితే హక్కులు కోల్పోతారని అన్నారు.

# హాస్టళ్లు గాడిలో పడాలి

- పేదలకు 'అన్న క్యాంటీన్' అండగా ఉండాలి
- జూన్ కల్లా ప్రభుత్వ హాస్టళ్లలో పూర్తి వసతులు..
- 'జలధార'పై ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు



**అమరావతి, ఏప్రిల్ 13:** పాఠశాలలు పునః ప్రారంభం నాటికి ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లన్నీ పూర్తి వసతులతో సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతీ హాస్టల్ గాడిలో పడాలని... అన్ని రకాల వసతులు ఉండాలని స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కనుంచి క్షేత్రస్థాయిలో వివిధ శాఖల పనితీరుపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."జూన్ లో స్కూళ్ల రీ-ఓపెనింగ్ నాటికి హాస్టళ్లు అన్నీ చక్కగా ఉండాలి. విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండాలి. టాయిలెట్లు.. ఆర్వో ప్లాంట్లు సిద్ధంగా ఉండాలి. హాస్టళ్లకు సంబం ధించి వసతులపై ఎలాంటి ఫిర్యాదులు కూడా రాకూడదు. హాస్టళ్లల్లో వసతులు మెరుగుపరిచేందుకు నిధులు కేటాయిం చాం. సాస్కీ నిధులతో ఈ పనులు చేపడుతున్నాం. నిధులు అందించిన తర్వాత కూడా ఇంకా ఫిర్యాదులు వస్తే అది అధికారుల తప్పిదమే అవుతుంది. వసతులను ఏర్పరచడమే కాకుండా... వాటిని సక్రమంగా నిర్వహించేలా కూడా చూడాలి. ఈ మేరకు నిరంతర పర్యవేక్షణ చేపడుతూనే ఉండాలి. హాస్టళ్లలో ఆహారం, నీటి సరఫరా విషయంలో లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు... పారి శుధ్యం విషయంలో తేడా రాకుండా చూసుకోవాలి. ఆయా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాస్టళ్లను నిరంతరం తనిఖీలు చేస్తూ ఉండాలి. ఇక నగరాలు, పట్టణాల్లో మౌళిక సదుపాయాల్లో లోపాలూ కన్పించకూడదు. తాగునీటి సరఫరా, వీధి దీపాల విషయంలో ఫిర్యాదులు రాకూడదు. అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి సమస్యలు ఉండడానికి వీల్లేదు. ప్రత్యేకంగా సదుపాయల కల్పన విషయంలో ఫిర్యాదులు రాకూడదు. తాగునీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలి. తాగునీటిని అందించడంతోపాటు.. స్వచ్ఛమైన తాగునీరును.. కలుషితం లేని నీటిని ప్రజలకు అందించేలా చూడాలి. తాగునీటి పైప్ లైన్లల్లో డ్రైనేజీ నీరు కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తరుచూ నీటి శాంపిళ్లను కలెక్ట్ చేసి ల్యాబుల్లో టెస్ట్ చేయించాలి. వీధి దీపాలు నిరంతరం పని చేస్తూనే ఉండాలి. సెన్సిటివ్ ప్రాంతాల్లో వీధి దీపాల సమస్య ఉండకూడదు. పట్టణ ప్రాంతాల్లో చెత్త సేకరణ ఎక్కడా ఆగకూడదు. పట్టణ ప్రాంతాల్లో తాగునీరు, వీధి లైట్లు, డ్రైనేజీ, చెత్త సేకరణ వంటి అంశాల్లో ఫిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కరించే మెకానిజం ఉండాలి. పని పూర్తి చేశాక స్థానికుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. ఫిర్యాదు చేసిన వెంటనే ప్రభుత్వం స్పందించింది... మున్సిపల్ అధికారులు స్పందించారనే భావన ప్రజలకు కలిగేలా చేయాలి. మున్సిపల్ కమిషనర్లకు స్పష్టమైన గైడ్ లైన్స్ జారీ చేయాలి. ఈ మేరకు మున్సిపల్ అధికారుల పనితీరును ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి. స్వచ్ఛ సర్వేక్షణ్ వంటి కార్యక్రమాలు చేపడుతున్నాం. ఆ ఫలితాలు స్పష్టంగా పట్టణాల్లో కన్పించాలి. తాడిపత్రి పట్టణంలో పారిశుద్ధ్యం చక్కగా నిర్వహిస్తారు. అక్కడి నాయకులు చొరవ తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. నేతలు చొరవ తీసుకున్న చోట మంచి ఫలితాలు కన్పిస్తున్నాయి. స్వచ్ఛత విషయంలో తాడిపత్రి రోల్ మోడల్."అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. "మహిళల జోలికి రావాలంటేనే నేరగాళ్లు వణికిపోయేలా చేయాలి. అభివృద్ధికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో, మహిళలు, చిన్నారుల భద్రతకు అంతకంటే పదింతల ప్రాధాన్యత ఇస్తాం" అని సీఎం హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ నివారణకు అమలు చేస్తున్న 'ఈగల్' విధానాన్ని ఒడిషా ప్రభుత్వం కూడా అనుసరిస్తోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా అన్న క్యాంటీన్లను పట్టణాలతో పాటు గ్రామీణ నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం వెల్లడించారు. దీని కోసం ఏటా రూ.200 కోట్లు ఖర్చు అవుతుందని, స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చేలా ప్రజలను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.

### విద్యార్థి దశ నుంచే ఆవిష్కరణల ఆలోచనలు

"రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా వీలైనన్ని ఇన్నోవేషన్లు వచ్చేలా చూడడంతోపాటు... విద్యార్థి దశ నుంచే ఆవిష్కరణలు చేయాలన్న ఆలోచనలు రేకెత్తించే విధంగా ఆర్టీఐహెచ్ చొరవ తీసుకోవాలి. యంగ్ స్టూడెంట్ ఇన్నోవేటర్లను తీర్చిదిద్దేలా చూడాలి. అగస్త్య వంటి సంస్థలు విద్యార్థుల్లో ఆవిష్కరణను ప్రోత్సహిస్తున్నాయి. 175 నియోజకవర్గాల్లో ఉండే ఎంఎస్ఎంఈ పార్కులతో ఆర్టీఐహెచ్ అనుసంధానమై పని చేస్తే ఎలా ఉంటుందో ప్రణాళికలు సిద్ధం చేయండి. ఏజెన్సీ ఏరియాల్లో డ్రోన్ల ద్వారా వైద్య సేవలు అందించే అంశంపై ప్రయోగాత్మకంగా చర్యలు చేపట్టాలి. జలధార కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలి. జలధారపై ప్రతీ వారం సమీక్షిస్తాం." ఈ సమావేశంలో సీఎస్ సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా డైరీకి పూర్వ వైభవం

## ముఖ్యమంత్రి దృష్టికి పాడి రైతుల విన్నపం..

## డైరీ ఆస్తుల పరిరక్షణకు ప్రాధాన్యం

## రాష్ట్ర ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్



**అమరావతి, ఏప్రిల్ 13 :** ప్రకాశం జిల్లా పాడి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, మూతపడిన ప్రకాశం జిల్లా డైరీని పునఃప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ వెల్లడించారు. సోమవారం ఏపీ సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రకాశం జిల్లా డైరీని ప్రైవేటు సంస్థలకు అన్యాక్రాంతం చేసేలా నిర్ణయాలు తీసుకుందని లంకా దినకర్ విమర్శించారు. రైతులు సుముఖంగా లేకపోవడంతో సదరు సంస్థలు డైరీని నడపలేని స్థితికి చేరుకున్నాయని పేర్కొన్నారు. డైరీ కార్యకలాపాలు నిలిచిపోవడంతో దాని విలువైన ఆస్తులు అన్యాక్రాంతం అవుతాయని ఆ ప్రాంత రైతాంగం ఆందోళన చెందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కావూరి వాసు ఆధ్వర్యంలో పాడి రైతులు తనను కలిసి వినతి పత్రం అందజేశారని దినకర్ తెలిపారు. "ప్రకాశం డైరీ పరిధిలోని పాల ఉత్పత్తి, సేకరణ కేంద్రాలతో పాటు పాలపొడి ఫ్యాక్టరీ సైతం ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయి. రైతుల విన్నపాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి, డైరీ పునఃప్రారంభానికి అవసరమైన చర్యలు చేపడతాం" అని ఆయన హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, పాడి రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని లంకా దినకర్ స్పష్టం చేశారు.

# బాలల హక్కుల పరిరక్షణే కమిషన్ పరమావధి

## మార్గదర్శక శిక్షణ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి

**అమరావతి, ఏప్రిల్ 13:** బాలల హక్కుల పరిరక్షణే పరమావధిగా పనిచేయాలని నూతన కమిషన్‌కు మహిళా శిశుసంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్, సభ్యులకు కమిషన్ కార్యాలయంలో మార్గదర్శక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం ఆమె ప్రారంభించి మాట్లాడారు. చైర్ పర్సన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణరాజు, సభ్యులు ఉండవల్లి గాంధీబాబు, ఎం గంగ సూర్యనారాయణ, డా. దోని శ్రీనివాసమూర్తి, డా. పి నాగమానస, కె.జి పద్మలత, చల్ల మధుసూదన రావును పరిచయం చేసుకున్నారు. బాలల విద్య, ఆరోగ్యం, వికాసం, హక్కుల పరిరక్షణకు సమన్వయంతో పనిచేద్దామని పిలుపునిచ్చారు. డేవిడ్ రాజు సీసీవైజె నల్సర్ యూనివర్సిటీ, ఆంటోని సెబాస్టియన్ కర్ణాటక బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ చైర్ పర్సన్ ఈ మార్గదర్శక శిక్షణ అందించారు. కమిషన్ విధి విధానాలు, చట్టాలు, బాధ్యతలను వివరించారు. ఈ శిక్షణ ఏర్పాట్లను ఏపీఎస్సీపీసీఆర్ సెక్రటరీ జి ఉమాదేవి, కార్యాలయ సిబ్బంది పర్యవేక్షించారు.



# అందరికీ ఆహార భద్రత

## అందుబాటులోకి 62 గ్రామీణ అన్న క్యాంటీన్లు

## 15న ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు



**అమరావతి, ఏప్రిల్ 13:** కార్మికులు, కూలీలు, గ్రామీణులు వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వచ్చే ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదన్న సంకల్పంతో 207 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిన ప్రజా ప్రభుత్వం... తాజాగా మరికొన్ని అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకొస్తోంది. రూ.5లకే పేదలకు కడుపునిండా నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వం అందిస్తోంది. ఈ సేవలను గ్రామీణ ప్రాంతాలకూ విస్తరిస్తామని చెప్పిన సర్కార్... ఆ హామీని ఆచరణలో పెడుతోంది. మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లను కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేయగా 3 క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా 62 క్యాంటీన్లను గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. రెండవ విడత అన్నక్యాంటీన్లను ఈ నెల 15న ముఖ్యమంత్రి చంద్రబాబు పెదకూరపాడు నియోజకవర్గం, ధరణికోటలో ప్రారంభిస్తారు

### రూ.5లతో రుచిగా... శుచిగా ఆహారం

గత ప్రభుత్వం కక్షగట్టి మూసివేసిన అన్నక్యాంటీన్లను కూటమి అధికారంలోకి వచ్చాక పున: ప్రారంభించింది. ఈనెల 15వ తేదీన ప్రారంభించబోయే 62 క్యాంటీన్లతో ఈ సంఖ్య 269 కు పెరుగనుంది. రుచి, శుచితో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని పేదలకు ప్రభుత్వం అందిస్తోంది. క్యాంటీన్ల పున:ప్రారంభం నుంచి ఇప్పటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా పేదలు 8.80 కోట్ల భోజనాలు చేశారు. ఒక్కో అన్న క్యాంటీన్‌లో సగటున రోజుకు 1,013 మంది చేసే భోజనాలకు రూ.26,250 ఖర్చు అవుతోంది. 207 అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 2.10 లక్షల మంది భోజనాలు చేస్తున్నారు. ఇందుకు రోజుకు రూ.54 లక్షలకు పైగా వ్యయం అవుతుండగా... సబ్సిడీ కోసం ప్రభుత్వం ఇప్పటి వరకూ రూ.243 కోట్లు వెచ్చించింది. కొత్తగా ఏర్పాటు చేసే గ్రామీణ అన్న కాంటీన్ల సబ్సీడీకి ఏడాదికి రూ.58 కోట్లు వ్యయం అవ్వనుంది.

### ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన వివరాలు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం పల్నాడు జిల్లా, పెదకూరపాడు నియోజకవర్గం, ధరణికోటలో పర్యటిస్తారు. మధ్యాహ్నం 12.40 గంటలకు ఉండవల్లి నుంచి బయలుదేరి ఒంటిగంటకు ధరణికోటకు చేరుకుంటారు. 01.30 గంటలకు అన్నాక్యాంటీన్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి భోజనం చేస్తారు. కార్యక్రమాన్ని ముగించుకుని 02.45 గంటలకు ఉండవల్లికి చేరుకుంటారు.

# యుగయుగాల ఉడిపి ఆధ్యాత్మిక వికాసానికి ఒడి



పరశురాముడు నాలుగు మహాయుగాల క్రితం ఈ వేదభూమిపై వెలసిల్లిన శ్రీమన్నారాయణుడు.(నాలుగు యుగా లు ఒకమహాయుగం). పరశురాముడు, శ్రీరాముడు ఇరవై నాలుగవ మహాయుగం నాటి వారు. ఆనాటి రాజులు (పాలకులు సమాజాన్ని పాలించవలసిందిపోయి, సామాన్యులను సైతం పీడించేవారు.

ఆ పరిస్థితిలో ఉద్భవించిన పరశురాముడు (పరశు అంటే గొడ్డలి) తన ఆయుధమైన గొడ్డలితో వారిపై సమరం సాగించాడు. ఎందరో క్షత్రియులను ఛేదించాడు. తను గెలిచిన ప్రభువుల నుంచి భూమిని లాక్కొని దానినిపేద ప్రజలకు పంచాడు.

తదుపరి చంద్రమౌళీశ్వర క్షేత్రానికి వెళ్ళి తపస్సు చేసుకున్నాడు. దక్షప్రజాపతి శాపం పొందిన చంద్రుడు కూడా ఇక్కడే తపస్సు చేశాడు. ప్రజాపతి శాపం వలన రోజు, రోజూ తన కళనుక్షీణించే చంద్రుడు ఆ తపస్సు వల్ల తిరిగి కళను పొందాడు. తిరిగి అక్షయరూపం పొందాడు. చంద్రునికి "ఉడుపతి" అంటే.... నక్షత్రపతి అని అర్థం. చంద్రుడిని ఉడుప అంటారు. అదే కాలక్రమంలో ఉడుపి అయింది.

పరశురాముని కాలంలోనే ఈ క్షేత్రం సముద్రజలాల్లో మునిగిపోయింది. వరుణ దేవుని సహాయంతో పరశురాముడు ఈ క్షేత్రాన్నిఉద్ధరించి మానవ నివాస యోగ్యాంగా మార్చాడు. అందుకే దీనిని పరశు రామక్షేత్రం అని కూడా పిలుస్తారు.

రామభోజుడు అనే రాజు పరశురాముని భక్తుడు. ఆయన ఉడిపీ క్షేత్రంలో అశ్వమేధయాగం చేశాడు. యాగస్థలంలో రామభోజుడు రజతపీఠం ప్రతిష్టించాడు.ఈ సీఠంపై నాలుగు మూలల్లోనూ ఆదిశేషుని ప్రతిమలు స్థాపించాడు.

కలియుగం ముందు సాధారణ శకం 1238లో విలంబినామ సంవత్సరం ఆశ్వయుజ విజయదశమి నాడు మధ్వాచార్యులు జన్మించారు. వారి నామకరణం ముందు 'వాసుదేవ'. సన్యాసం స్వీకరించిన పిదప వాసుదేవుడు ఆనందతీర్థ ఆచార్యులు అయ్యారు. సర్వజ్ఞ, పూర్వజ్ఞ ఆచార్యునిగా వినుతి కెక్కి మధ్వాచార్యునిగా ధార్మిక, ఇతి హాసాలకు శోభ చేకూర్చారు. వీరు ప్రవచించిన ద్వైత సిద్ధాంతం మూలల ద్వారానే మాధ్వమతం ప్రధవిల్లింది. విష్ణువుని పరమోన్నత దేవునిగా కీర్తించినా, శివునికూడా పూజిస్తారు.

వివిధత్వం.. వైరుధ్యం వున్నా, హైందవ సంస్కృతి విలక్షణమైందని భావిస్తారు. అద్వైత సిద్ధాంతాన్ని ఆవష్కరించి శ్రీఆదిశంకరాచార్యుల వారు ఎంతో విజ్ఞానాన్నిజాతికి అందించారు. దేవుడు, జీవుడు ఒక్కటేనని నిర్వింద్వంగా చెప్పారు. మధ్వాచార్యుల వారు దేవుడువేరు, జీవుడు వేరు అని చెబుతూనే.. ప్రతి వ్యక్తి తమవిశ్వాసాలకు తగ్గపద్ధతిని ఎంచుకోవచ్చని భావించాడు. శ్రుతులు( వేదాలు) స్మృతులు (శాస్త్రాలు) మహామునుల అభిప్రాయాలు, భిన్నాభిన్నంగా వుంటాయి. చించిన ద్వైత సిద్ధాంతం మూలల ద్వారానే మాధ్వమతం ప్రధవిల్లింది. విష్ణువుని పరమోన్నతదేవునిగా కీర్తించినా, శివునికూడా పూజిస్తారు.

పరశురాముడు పరమేశ్వరునివద్ద ధనుర్విద్య నేర్చుకున్నాడు. అయితే పరశురాముడు లింగాకృతిలో ఉడిపినందునివసించాలన్న కోరికను తెలిపాడు. దానికి ఆదినారాయణుడైన పరశు రాముడు సమ్మతి తెలిపి ఉడిపిలో లింగాకృతిలో వెలిసాడు. శివుని రూపంలో విష్ణువు, అనంతశయుడుగా, అనంతేశ్వరునిగా... అనంతపద్మనాభు డిగా పూజలు అందుకుంటున్నాడు. వశిష్ట,కశ్యప భక్తుడైన మయూ రవర్మ, పరశురామ క్షేత్రంలో అనేక వేదాధ్యాయ కేంద్రాలు నెలకొల్పాడు.

సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో సతత, హరిత సుందర రమణీయలతల మధ్య ఉడుపి నిత్యం పచ్చతోరణంగా విరాజిల్లుతోంది. కర్నాటకలో ఇది దక్షిణానవుంది.

అద్వైతం...ద్వైతం..విశిష్ఠఅద్వైతం ఇలా హైందవ సంస్కృతిలో సత్యానికి అనేక రూపాలు వెలిసాయి. రుక్మిణీదేవి పూజించిన బాలకృష్ణుని విగ్రహం సాలగ్రామ శిలతో రూపొందించబడింది. విశ్వకర్మ దీనిని తయారు చేశాడు. కొన్నాళ్ళకు సముద్రజలాల్లో ఉంది. తదుపరి మధ్వాచార్యునికి ఉడిపి ప్రాంతంలో దొరికింది. విచిత్రమే మిటంటే పెద్ద గోసీచందనం ముద్ద మధ్యలో బధ్రపరచబడి అనేకతుఫాన్లును ఎదుర్కొని సముద్రయానం చేసింది. అంటే ద్వారనుండి ఉడిపికి చేరిందన్న మాట. మకర సంక్రాంతి



ముందు ఐదురోజులు, సంక్రాంతి ముందురోజు, సంక్రాంతి రోజు ఐదురోజులు ఇక్కడ సప్తోత్సవాలు జరుగుతాయి.

ఆయిదువేల రెండువందల పదహారేళ్ళ క్రితం ద్వాపరయుగం చివరిలో నికృష్టు భావదాస్యాల నుంచి చతుర్ముఖ సామాజిక శ్రమజీవన వికాసానికి కర్తవ్యం బోధించేందుకు అవతరిం చాడు శ్రీకృష్ణుడు. క్షత్రియ దంపతుల కు శ్రావణ మాసం రోహిణీయుక్త బహుళ అష్టమి రోజు శ్రీకృష్ణుడు జన్మించాడు. రేపల్లెలో గోకులంలో పెరిగాడు. వ్రజ ప్రాంతంలో బాల్యం గడిచింది. ద్వాపరలో స్థిర పడ్డాడు. అయితే మరోపవిత్ర ప్రదేశంవుంది. అదే ఉడిపి. ఆ కాలంలోనే రుక్మిణీదేవి ముచ్చటపడి చేయించుకున్న విగ్రహం ఆనాటినుంచి ఉడిపిలోనే ఉంది. ద్వాపర యుగాంతంలో శ్రీకృష్ణుడు పార్థివ దేహం వదిలి పరమ పథం చేరుకున్నాడు. సముద్రం ముంచెత్తింది. రుక్మీణీదేవి చేయించిన విగ్రహం అలల తాకిడికి.. పోటుకు ద్వాపరకు దక్షిణం వైపు వచ్చేసింది.విగ్రహం చెక్కుచెదర లేదు.కలియుగం ప్రారంభమైంది. అలా 4వేల 400 సంవత్సరాలు గడిచాయి. ఆ విగ్రహం ఒకధర్మాచార్యుని చేతికి దక్కింది. తన సమీపంలో ఉన్న చంద్రమౌళీశ్వర క్షేత్రంలో దానిని ప్రతిష్టించాడు. ఆ ధర్మాచార్యునిపేరే మధ్వాచార్యులు. భారతీయ తాత్వికతకు యుగయుగాల ప్రతిరూపంగా అది నిలిచింది.

- ఎం విజయ భాస్కర్,
99630 68913

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

## నేడు అగ్ని ప్రమాదాల నివారణ దినోత్సవం

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏటా ఏప్రిల్ మూడవ వారంలో వారం రోజులపాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, ఆస్పత్రులు, కంపెనీల్లో అవగాహన కార్యక్రమాలు చేపడతారు. ఆర్టీసీ బస్టాండ్లు, పెట్రోల్ బంకులు, మార్టు, అపార్ట్మెంట్లు, పాఠశాలలు, ఫ్యాక్టరీల, గ్యాస్ సరఫరా కేంద్రాల వద్ద డెమో నిర్వహిస్తారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తారు.

- అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు, భూకంపాలు... ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు.





అగ్ని ప్రమాదం సమయంలో ప్రతి క్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించ గలిగితే, ఎక్కువ నష్టం కలుగకుండా నివారించ వచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి.

- విద్యుదాఘాతం, ఎండ వేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కన పెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండా కాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్దపెద్ద అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారముంది. ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్ట వచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు కంగారు, అయోమయానికి గురికాకుండ ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు.
- ఆసుపత్రులు, హోటళ్ళు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టు ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాలు చుట్టూ, ముందు భాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాలు ముందు పెద్ద సైజ్ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ళు తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించటానికి మరో స్టెయిర్‌కేస్ సమకూర్చు కోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యా సంస్థలు, ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.
- ఇళ్లల్లో వంట గ్యాస్‌కనెక్షన్లు, వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసు కోవాలి.
- స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయో గించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం , వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయ బడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడం వల్ల సామాన్యంగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. వీటి పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలి.
- అగ్ని ప్రమాదం సంభించినపుడు ఇంటి తలుపులు మూసి పొరుగు వారిని పిలవాలి. ప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారమందించాలి.
- అగ్ని ప్రమాదం జరిగినపుడు కంగారు పడక, జాగ్రత్తగా వ్యవహరించాలి.
- దుస్తులకు నిప్పంటుకున్నప్పుడు పరుగెత్తడానికి ప్రయత్నించక, నేలమీద పడుకుని దుప్పటి లేదా రగ్గు శరీరం మొత్తం చుట్టుకుని పొర్లటం వల్ల మంటలను అర్పు కోవాలి. ఒళ్లు కాలి గాయమైతే వదులుగా ఉండే దుస్తులను ధరించి వైద్యుడి దగ్గరకెళ్లి చికిత్స చేయించుకోవాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494